epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 136 | 08-08-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00







## వర్షాల కోసం
# వరుణయాగం

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

ఆగస్టు 10న నాగార్జునసాగర్‌లో యాగం

పూర్ణాహుతిలో పాల్గొననున్న రేవంత్

హైదరాబాద్, **అక్షరకలం బ్యూరో..** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి నదులు, జలాశయాలు జలకళ సంతరించుకోవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం వరుణ యాగం నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆగస్టు 10వ తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రాంగణంలో ఈ యాగం వైభవంగా జరగనుంది. ఎల్ నినో ప్రభావం నుంచి విముక్తి కలిగి, కృష్ణా-గోదావరి నదులతో పాటు రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ప్రత్యేక సంకల్పంతో ఈ మహా క్రతువును చేపడుతున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన వేద పండితులు, అర్చకులతో పాటు మొత్తం 108 మంది రుత్వికులు 11 హోమకుండాలలో ఈ యాగాన్ని నిర్వహించనున్నారు. యాగ పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. రాష్ట్ర శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ మహా వరుణ యాగాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని యాదగిరిగుట్ట దేవస్థానం పాలక మండలి చైర్మన్ తెలిపారు.




## రూ.వేల కోట్ల
# జరిమానా

మెటాకు అమెరికా కోర్టు భారీ షాక్..

సోషల్ మీడియా దిగ్గజం మెటాకు అమెరికా కోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ప్లాట్‌ఫామ్‌ల వల్ల యువత మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని నిర్ధారించిన న్యూ మెక్సికో కోర్టు, కంపెనీకి 567 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 5,400 కోట్లకు పైగా) జరిమానా విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. ఈ కేసు విచారణలో భాగంగా రెండో దశలో జడ్జి బ్రయాన్ బీడ్‌షీడ్ ఈ ఆదేశాలు జారీ చేశారు. తీర్పు ప్రకారం జరిమానా మొత్తంలో 420 మిలియన్ డాలర్లు సోషల్ మీడియా వల్ల ప్రభావితమైన యువతకు చికిత్సా సేవల కోసం కేటాయించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. మిగిలిన నిధులను రాబోయే ఐదేళ్లలో అవగాహన, నివారణ కార్యక్రమాలు, స్క్రీనింగ్ సేవలు, ఇతర సంబంధిత ఖర్చుల కోసం వినియోగించాలని ఆదేశించింది.

2



## అమెరికాలో జన్మహక్కు
# పౌరసత్వం కఠినతరం

కీలక నిర్ణయం దిశగా ట్రంప్ ముందడుగు

అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం నిబంధనలను కఠినతరం చేసే దిశగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక ముందడుగు వేశారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు నుంచి ఎదురుదెబ్బ తగిలిన కొన్ని వారాలకే, ఆ నిబంధనలను పరిమితం చేసేలా రెండు కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై గురువారం ఆయన సంతకం చేశారు. గతంలో జారీ చేసిన విస్తృత ఆదేశాలతో పోలిస్తే ఇవి పరిమిత స్థాయిలో ఉన్నప్పటికీ, వీటిపై కూడా న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. మొదటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అమెరికాలో జన్మించిన పిల్లలకు పౌరసత్వం దక్కకుండా నిబంధనలు విధించారు.

2

# భయపడొద్దు, నేనున్నాను



టీఎంసీ-శివసేన రెబల్స్‌కు ప్రధాని మోదీ భరోసా

ఎన్డీఏ కొత్త ఎంపీలతో ప్రధాని మోదీ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్

టీఎంసీ, శివసేన రెబల్ ఎంపీలకు అభయమిచ్చిన ప్రధాని

"ఆందోళన వద్దు, నేను మీతో ఉన్నాను" అంటూ భరోసా

పార్లమెంటు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎంపీలకు సూచన

అక్షరకలం ప్రతినిధి హైద్రాబాద్

ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయేలోని నూతన మిత్రపక్షాలకు, ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (ఉద్ధవ్ వర్గం) నుంచి వచ్చిన రెబల్ ఎంపీలకు కీలక భరోసా ఇచ్చారు. "ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, నేను మీకు అండగా ఉంటాను" అని ఆయన అభయమిచ్చారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో సుమారు 45 మంది ఎన్డీయే ఎంపీలతో ఏర్పాటు చేసిన అల్పాహార సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.

పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు పదేపదే అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో తృణమూల్ రెబల్స్‌తో ఏర్పడిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ), ఉద్ధవ్ ఠాక్రే వర్గం నుంచి ఏక్‌నాథ్ షిండే వర్గంలో చేరిన శివసేన ఎంపీలు, ఎన్సీపీ (అజిత్ పవార్) సభ్యులు పాల్గొన్నారు. సభలో గందరగోళం కారణంగా కొత్త ఎంపీలకు మాట్లాడే అవకాశం రాకపోవడం అన్యాయమని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, పార్లమెంటును ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. పార్లమెంటు చరిత్రను అధ్యయనం చేసి, చర్చలకు సిద్ధం కావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం పురోగమిస్తుందని పేర్కొంటూ, తమ నియోజకవర్గాల అభివృద్ధి పనుల నిమిత్తం నేరుగా ప్రధానమంత్రి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. "ఎన్డీయే ఒక కుటుంబం. కూటమిలోని ప్రతి పార్టీకి, ప్రతి ఎంపీకి తగిన గౌరవం ఉంటుంది. నేను ప్రతి ఎంపీకి అండగా ఉంటాను" అని మోదీ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన ప్రతి ఒక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడారు. ముఖ్యంగా మహారాష్ట్రకు చెందిన షిండే వర్గం ఎంపీలతో మరాఠీలో సంభాషించడం విశేషం.



2

# హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్ నిర్మాణం

గాజులరామారంలో 100 ఎకరాల్లో ఏర్పాటు

ట్రాఫిక్ ను తగ్గించేందుకు ప్రభుత్వ ప్రణాళిక

లోక్‌సభలో ధ్రువీకరించిన కేంద్రమంత్రి గడ్కరీ

# రాహుల్ ప్రయాగ్‌రాజ్ సభకు అనుమతి

న్యూఢిల్లీ,

ఆగస్టు 8న ప్రయాగ్‌రాజ్‌లో రాహుల్ గాంధీ తలపెట్టిన 'ఛాత్రోన్ కీ గూంజ్' (విద్యార్థుల



గళం)సభకు యోగీ సర్కారు అనుమతిచ్చింది. పేపర్ లీకులు, నిరుద్యోగంపై విద్యార్థులతో రాహుల్ గాంధీ ఈసభలో ముఖాముఖి చర్చించనున్నారు. అయితే ముందుగా సభా వేదిక అయిన కేపీ గ్రౌండ్‌కు గతంలో ఇచ్చిన అనుమతిని రద్దు చేసి తీవ్ర ఉత్కంఠకు కారణమైన కాయస్థ పాఠశాల (కేపీ) ట్రస్ట్.. గురువారం అర్ధరాత్రి వెనక్కి తగ్గింది. కొన్ని షరతులతో సభ నిర్వహణకు మళ్లీ అనుమతి ఇస్తున్నట్లు ప్రకటించింది. సదస్సుకు పర్మిషన్ రావడంతో కాంగ్రెస్ శ్రేణులు సభా ఏర్పాట్లు చేస్తున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8:30 గంటల వరకు కేపీ గ్రౌండ్‌లో వేలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువతతో నేరుగా సంభాషిస్తారు రాహుల్ గాంధీ.

## నిజాయితీ ఉంటే అమిత్ షాతో రాజీనామా చేయించండి

మోహన్ భాగవత్‌కు కేసీ వేణుగోపాల్ సవాల్?

న్యూఢిల్లీ,



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్? (ఆర్ఎస్ఎస్?) చీఫ్ మోహన్ భాగవత్ ఇటీవల జెన్-జీపై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ శుక్రవారం తీవ్రంగా స్పందించారు. యువత పట్ల ఆయనకు నిజంగా నిజాయితీ ఉంటే, కేంద్ర హోంమంత్రి అమిత్? షా చేత రాజీనామా చేయించాలని సవాల్ విసిరారు. అంతేకాదు ప్రస్తుతం ప్రభుత్వాన్ని ఆర్?ఎస్?ఎస్? నడిపిస్తోందని, కనుక నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై ఇటీవల జరిగిన పోలీసు చర్యకు ఆ సంస్థే బాధ్యత వహించాలని అన్నారు. ప్రభుత్వాన్ని ఆర్?ఎస్?ఎస్? నియంత్రిస్తోంది. వారికి జెన్? జీ యువతపై నిజంగానే శ్రద్ధ ఉంటే, కేంద్ర హోంమంత్రిని రాజీనామా చేయమని మోహన్ భాగవత్ అడగాలి. లేదంటే కనీసం పార్లమెంట్?కు వచ్చి విద్యార్థులకు, అలాగే ప్రధానమంత్రికి క్షమాపణలు చెప్పాలి. విద్యార్థుల పట్ల ఆయనకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, పెల్లెట్? గన్స్?, లాఠీఛార్జ్ రూపంలో విద్యార్థులపై జరిగిన అణచివేతను ఆయన ఖండించాలి.

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ!

జాతీయ చేనేత దినోత్సవం వేళ రేవంత్‌కు కేటీఆర్ లేఖ

నేతన్న బీమా, నేతన్నకు చేయూత వంటి కార్యక్రమాలను ఆపేశారని మండిపాటు

రద్దు చేసిన సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్

జాతీయ చేనేత దినోత్సవం వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వేలాది చేనేత కుటుంబాలకు ఆర్థిక ధీమానిచ్చిన 'నేతన్న బీమా', 'నేతన్నకు చేయూత' వంటి గొప్ప పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి నేతన్నలను కోలుకోలేని దెబ్బతీసిందని తన లేఖలో ఆయన మండిపడ్డారు. బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫారాల తయారీ ఆర్డర్లను పక్కనబెట్టి, కమీషన్ల కోసం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన రూ.18 వేల ఆర్థిక సాయం, రూ.లక్ష వ్యక్తిగత రుణమాఫీ, 5 శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బోర్డులను రద్దు చేసి, జీఎస్టీ విధించి దెబ్బతీస్తే.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పథకాలను నిలిపివేసి నేతన్నలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కక్షపూరిత వైఖరి వీడి, రద్దు చేసిన పథకాలను తక్షణమే పునరుద్ధరించి నేతన్న కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రూ.వేల కోట్ల జరిమానా

## మెటాకు అమెరికా కోర్టు భారీ షాక్..

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

సోషల్ మీడియా దిగ్గజం మెటాకు అమెరికా కోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ప్లాట్‌ఫామ్‌ల వల్ల యువత మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని నిర్ధారించిన న్యూ మెక్సికో కోర్టు, కంపెనీకి 567 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 5,400 కోట్లకు పైగా) జరిమానా విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. ఈ కేసు విచారణలో భాగంగా రెండో దశలో జడ్జి బ్రయాన్ బీడ్‌షీడ్ ఈ ఆదేశాలు జారీ చేశారు. తీర్పు ప్రకారం జరిమానా మొత్తంలో 420 మిలియన్ డాలర్లు సోషల్ మీడియా వల్ల ప్రభావితమైన యువతకు చికిత్సా సేవల కోసం కేటాయించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. మిగిలిన నిధులను రాబోయే ఐదేళ్లలో అవగాహన, నివారణ కార్యక్రమాలు, స్క్రీనింగ్ సేవలు, ఇతర సంబంధిత ఖర్చుల కోసం వినియోగించాలని ఆదేశించింది. ఈ కేసులో గత మార్చి నెలలో వెలువడిన తీర్పునకు ఇది కొనసాగింపు కావడం గమనార్హం. ఆ సమయంలో మెటా ఉద్దేశపూర్వకంగానే పిల్లల మానసిక ఆరోగ్యానికి హాని కలిగించిందని, లైంగిక దోపిడీకి సంబంధించిన సమాచారాన్ని దాచిపెట్టిందని నిర్ధారించిన జ్యూరీ, కంపెనీకి 375 మిలియన్ డాలర్ల సివిల్ పెనాల్టీ విధించింది. ఈ కేసు విచారణలో ప్రాసిక్యూటర్లు మెటా ప్లాట్‌ఫామ్‌లలో కీలక మార్పులు చేయాలని కోరారు. ముఖ్యంగా యువతను వ్యసనపరులుగా మార్చే ఫీచర్లను నియంత్రించాలని, వయసు నిర్ధారణ పద్ధతులను కఠినతరం చేయాలని, పిల్లల లైంగిక దోపిడీని అరికట్టేందుకు డిఫాల్ట్ ప్రైవసీ సెట్టింగులను మెరుగుపరచాలని వాదించారు. అయితే, ప్రాసిక్యూటర్ల అభ్యర్థనలను కోర్టు పాక్షికంగానే అంగీకరించింది. 13 ఏళ్లలోపు పిల్లలకు వయసు నిర్ధారణను తప్పనిసరి చేయాలన్న వాదనను తోసిపుచ్చింది. అమెరికాలోని 'చిల్డ్రన్స్ ఆన్‌లైన్ ప్రైవసీ ప్రొటెక్షన్ యాక్ట్' (సీఓపీపీఏ) ప్రకారం కేవలం వయసు నిర్ధారణ కోసం పిల్లల నుంచి వ్యక్తిగత సమాచారం సేకరించడం కుదరదని కోర్టు స్పష్టం చేసింది. అంతేగాక ఇతర సోషల్ మీడియా కంపెనీలకు లేని నిబంధనలను కేవలం మెటాపై మాత్రమే విధించడం సరికాదని, అది కంపెనీపై అనవసర భారం మోపుతుందని అభిప్రాయపడింది. ఈ తీర్పుపై మెటా ఇంకా స్పందించలేదు. ఇదిలా ఉంటే.. ఇటీవల మెటాకు చెందిన ఏఐ మోడల్ సైబర్ సెక్యూరిటీ పరీక్షల్లో భాగంగా బయటి సర్వీస్‌లోకి హ్యాక్ చేయడం, టెక్నాలజీపై నియంత్రణకు సంబంధించి కొత్త ఆందోళనలను రేకెత్తించింది.

# అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం కఠినతరం

## కీలక నిర్ణయం దిశగా ట్రంప్ ముందడుగు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం నిబంధనలను కఠినతరం చేసే దిశగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక ముందడుగు వేశారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు నుంచి ఎదురుదెబ్బ తగిలిన కొన్ని వారాలకే, ఆ నిబంధనలను పరిమితం చేసేలా రెండు కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై గురువారం ఆయన సంతకం చేశారు. గతంలో జారీ చేసిన విస్తృత ఆదేశాలతో పోలిస్తే ఇవి పరిమిత స్థాయిలో ఉన్నప్పటికీ, వీటిపై కూడా న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. మొదటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అమెరికాలో జన్మించిన పిల్లలకు పౌరసత్వం దక్కకుండా నిబంధనలు విధించారు. ఇద్దరు తల్లిదండ్రులు అమెరికా పౌరులు కానప్పుడు, వారిలో ఒకరిని 'శత్రు దేశస్థుడు'గా, అంటే విదేశీ ఉగ్రవాద సంస్థల్లో సభ్యుడిగా గుర్తిస్తే, వారి పిల్లలకు పౌరసత్వం వర్తించదు. దీంతోపాటు దౌత్యపరమైన మినహాయింపులు ఉన్న విదేశీ ప్రభుత్వ ఉద్యోగులు, కేవలం పౌరసత్వం కోసమే చేసుకున్న వాణిజ్య ఒప్పందాలు (కొన్ని సరోగసీ కేసులు), ఫెడరల్ చట్టం ద్వారా పౌరసత్వం కల్పించని యూఎస్ టెరిటరీలలో జన్మించిన వారికి కూడా ఈ నిబంధన వర్తిస్తుంది. ఇక, రెండో ఆదేశం పూర్తిగా 'బర్త్ టూరిజం'ను లక్ష్యంగా చేసుకుంది. కేవలం బిడ్డకు అమెరికా పౌరసత్వం ఇప్పించడం కోసమే దేశానికి వచ్చేవారిని అడ్డుకోవాలని ఈ ఉత్తర్వులో స్పష్టం చేశారు. ఇలాంటి వారికి వీసాలు నిరాకరించడం, అధికారిక అనుమతులు రద్దు చేయడం, దేశంలోకి ప్రవేశాన్ని నిరోధించడం వంటి కఠిన చర్యలు తీసుకోవాలని హోంల్యాండ్ సెక్యూరిటీ, విదేశాంగ శాఖలను ఆదేశించారు. కాగా, 14వ రాజ్యాంగ సవరణ కింద అమెరికాలో పుట్టిన దాదాపు ప్రతి ఒక్కరికీ పౌరసత్వం లభిస్తుందని జూన్ 30న 'ట్రంప్ వర్సెస్ బార్బరా' కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు జన్మహక్కు పౌరసత్వాన్ని ఒక 'జోక్'గా మార్చిందని ట్రంప్ విమర్శించారు. అందుకే తమ ప్రభుత్వం 'కొన్ని సర్దుబాట్లు' చేస్తోందని వ్యాఖ్యానించారు. చారిత్రకంగా దౌత్యవేత్తలు, ఆక్రమణ దళాలకు చెందిన వారికి మాత్రమే ఈ నిబంధన నుంచి మినహాయింపులు ఉండేవి. ఇప్పుడు ట్రంప్ జారీ చేసిన ఈ కొత్త ఆదేశాలు సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్న మినహాయింపుల పరిధిలోనే ఉన్నప్పటికీ, వాటి సరిహద్దులను పరీక్షించేలా ఉన్నాయని, ఇవి కూడా న్యాయస్థానంలో సవాలుకు గురయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

# హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్ నిర్మాణం


## గాజులరామారంలో 100 ఎకరాల్లో ఏర్పాటు

## ట్రాఫిక్ ను తగ్గించేందుకు ప్రభుత్వ ప్రణాళిక

## లోక్‌సభలో ధ్రువీకరించిన కేంద్రమంత్రి గడ్కరీ

న్యూఢిల్లీ,

హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. నగర శివారులోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి భూమి కేటాయించినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రకటించారు. ఈ బస్ టెర్మినల్ నిర్మాణం పూర్తయితే నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. లోక్‌సభలో ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. జగద్గిరిగుట్ట సమీపంలో బస్ డిపో నిర్మాణం కోసం టీజీఎస్‌ఆర్టీసీ గతంలో హెచ్‌ఎంటీకి చెందిన స్థలాన్ని 99 ఏళ్ల పాటు లీజుకు కోరినట్లు తెలిపారు. అయితే, కేవలం 20 ఏళ్లకు మాత్రమే లీజుకు ఇవ్వగలమని, అదీ ఐదేళ్లకోసారి సమీక్షిస్తామని హెచ్‌ఎంటీ అధికారులు చెప్పారన్నారు. దీనికి అదనంగా ఏటా రూ.6 కోట్ల లైసెన్స్ ఫీజు చెల్లించాలని షరతు విధించడంతో ఈ ప్రతిపాదనను టీజీఎస్‌ఆర్టీసీ తిరస్కరించిందని గడ్కరీ వివరించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో హెచ్‌ఎంటీ భూములకు సమీపంలోనే 100 ఎకరాల స్థలాన్ని టీజీఎస్‌ఆర్టీసీకి కేటాయించిందని గడ్కరీ స్పష్టం చేశారు. ప్రస్తుతం జగద్గిరిగుట్ట మీదుగా 28 జిల్లా బస్సులు, 47 సిటీ బస్సులు రోజూ 404 ట్రిప్పులు నడుపుతున్నాయని, కొత్త డిపోతో ఈ ప్రాంతంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపాదిత గాజులరామారం డిపోను అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దనున్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే బస్సుల కోసం ప్రత్యేకంగా ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్, సిటీ బస్సుల కోసం మరో టెర్మినల్ ఏర్పాటు చేస్తారు. పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సహించేందుకు ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక ఛార్జింగ్ స్టేషన్‌ను కూడా నిర్మించనున్నారు. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి వచ్చే బస్సులు నగరం నడిబొడ్డుకు రాకుండా ఇక్కడి నుంచే తమ సర్వీసులను నడుపుతాయి. తద్వారా ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్టాండ్లపై ఒత్తిడి తగ్గి, నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించగలదని ప్రభుత్వం భావిస్తోంది.



# నాగార్జునసాగర్‌లో డెడ్ స్టోరేజ్

## వరి వేసి నష్టపోవద్దు.. ఆరుతడి పంటలే శ్రేయస్కరం

## మంత్రుల హెచ్చరిక

## రైతులకు వాస్తవాలు వివరించాలని అధికారులకు కలెక్టర్ల ఆదేశం

## ప్రత్యామ్నాయ పంటలకు విత్తనాలు, ఎరువులు అందిస్తామని వెల్లడి

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం





నల్గొండ జిల్లాలో ప్రధాన ప్రాజెక్టు అయిన నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వలు డెడ్ స్టోరేజ్ కి చేరుకున్నందున, ఇకపై వర్షాలు వచ్చే అవకాశం లేనందున, ప్రాజెక్టు కింది ఆయకట్టు రైతులు ఎట్టి పరిస్థితులలో వరివేసి నష్టపోవద్దని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు కోరారు. శుక్రవారం హైదరాబాద్ నుండి మంత్రులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ఎల్ నినో పరిస్థితులు, ఆరుతడి పంటల సాగు,పౌర సరఫరాల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎల్ నినో పై సమీక్ష సందర్భంగా నల్గొండ జిల్లా లోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు లోని నీటి పరిస్థితిపై మంత్రులు మాట్లాడుతూ ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు డెడ్ స్టోరేజ్ లో ఉందని, ప్రస్తుత వ్యవసాయ సీజన్ అయిపోతున్నందున కమాండ్ ఏరియా రైతులందరూ వరి పంట వేసేందుకు ఎదురు చూడకుండా, వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని చెప్పారు. వరి వేసుకున్నట్లయితే తీవ్రంగా నష్టపోతారని తెలియజేశారు. అందువలన తక్షణమే ఆరుతడి పంటలు వేసుకోవాలని కోరారు. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్లు రైతులకు స్పష్టంగా తెలియజేయాలని, తక్షణమే జిల్లాస్థాయి నీటిపారుదల సలహా సంఘ (ఐ ఏబీ) సమావేశాలను నిర్వహించి వాస్తవ పరిస్థితులను రైతులకు వివరించాలన్నారు. వరి వేసుకుంటే ఇబ్బందులు పడతారన్న స్పష్టమైన వివరణను రైతులకు తెలియజేయాలన్నారు. ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశాలలో ప్రస్తుతం ఆయా ప్రాజెక్టులలో నీటి పరిస్థితి, భూగర్భ జలాలు, వర్షపాతం ,రాబోయే రోజుల్లో వర్ష పరిస్థితి, ఇతర వివరాలను రైతులకు తెలియజేసి వారు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం పై ఉందని చెప్పారు. కమాండ్ ఏరియాలో ఇక సాగునీరు వచ్చే అవకాశం లేదని, ప్రస్తుతం చెరువులలో కూడా ఎలాంటి నీరు లేదని ,ఉన్న నీరు కూడా తాగునీటికి సరిపోతుందని, ఎట్టి పరిస్థితులలో ప్రాజెక్టుల ద్వారా సాగునీరు వచ్చే అవకాశం లేదని, ఎక్కడినుండి నీరు వచ్చే పరిస్థితి లేదని, అందువల్ల రైతులు వెంటనే వరి వేయడం ఆపివేయాలని కోరారు. వరి స్థానంలో అరుతడి పంటలు వేసుకోవాలని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ వ్యవసాయ, ఉద్యాన ,ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ని రైతులు వరి స్థానంలో వేసే అరుతడి పంటలను నిర్ణయించి వివరాలు తీసుకోవాలని, ప్రభుత్వం ఆరుతడి పంటలకు అవసరమైన విత్తనాలు ఎరువులను ఇస్తుందని, అందువల్ల ఈ విషయాన్ని రైతులకు స్పష్టంగా తెలియజేసి ఏఈఓ లు మండలాల వారిగా వారం రోజుల్లో నివేదికలను సమర్పించాలని ఆదేశించారు.

హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీనియర్ అధికారులు హాజరుకాగా, జిల్లా నుండి స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# నాణ్యతతో సమాచారాన్ని పకడ్బందీగా సేకరించాలి

అక్షర కలం :రంగారెడ్డి



జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రూపకల్పనపై కలెక్టర్లతో రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి వీడియో కాన్ఫరెన్స్‌జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ (డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్బుక్ –డి సి హెచ్ సి ) రూపకల్పన కోసం క్షేత్రస్థాయిలో నాణ్యమైన, ఖచ్చితమైన సమాచారాన్ని పకడ్బందీగా సేకరించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జనగణన––2027 సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీ ప్రక్రియపై శుక్రవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ జిల్లా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, ప్రభుత్వ విధానాల అమలు, పరిశోధనలు, పరిపాలనా అవసరాలకు అత్యంత ప్రామాణిక ఆధార గ్రంథంగా ఉపయోగపడుతుందని తెలిపారు. అందువల్ల సమాచార సేకరణలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితత్వంతో వివరాలు నమోదు చేయాలని సూచించారు. జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రూపకల్పన కోసం విద్య, వైద్యం, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్యం, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్ మరియు రుణ సదుపాయాలు, విద్యుత్, ఇంధన వనరులు, భూమి మరియు సాగునీటి వినియోగం, వ్యవసాయం, తయారీ మరియు చేతివృత్తులు, గ్రామాలకు సంబంధించిన ప్రత్యేక అంశాలు, స్థానిక పరిశీలనలు తదితర తొమ్మిది ప్రధాన విభాగాలకు సంబంధించిన సమాచారాన్ని సంపూర్ణంగా సేకరించాలని ఆమె తెలిపారు. పట్టణ ప్రాంతాలకు సంబంధించిన టౌన్ డైరెక్టరీ షెడ్యూల్‌ను సంబంధిత ఛార్జ్ ఆఫీసర్లు (మున్సిపల్ కమిషనర్లు) నియమించిన అధికారుల ద్వారా పూరించాలని, పట్టణ పౌర సదుపాయాలు, పరిశ్రమలు, సామాజిక మౌలిక వసతులు, మురికివాడలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని సూచించారు. అలాగే ఆయా శాఖల జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సకాలంలో సేకరించి ఛార్జ్ ఆఫీసర్లకు అందించాలని ఆదేశించారు. అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఇతర ప్రభుత్వ సేవలకు సంబంధించిన వివరాలను డీసీహెచ్‌బీ (ఐజఎదీ) పోర్టల్ మరియు మొబైల్ అప్లికేషన్ ద్వారా నమోదు చేయాలని తెలిపారు. సమాచార నమోదు ప్రక్రియలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. విలేజ్ డైరెక్టరీ సమాచారాన్ని 31 డిసెంబర్ 2025ను ప్రామాణిక తేదీగా పరిగణించి, రెవెన్యూ గ్రామాల వారీగా మొబైల్ అప్లికేషన్ ద్వారా సేకరించాలని తెలిపారు. ఈ సమాచార సేకరణ కార్యక్రమాన్ని 2026 ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమాచార సేకరణలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, జిల్లా అభివృద్ధికి ఉపయోగపడే ఈ కీలక సమాచారాన్ని అత్యంత విశ్వసనీయంగా సిద్ధం చేయాలని రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆస్పత్రులపై 'డీఎంహెచ్ఓ' ఉక్కుపాదం

## --నవ్య, ఉదయ్ హాస్పటల్ మూసివేత

## --ప్రాణాలను ప్రమాదంలో పడేసే ఆస్పత్రులపై కఠిన చర్యలు

## --డిఎం ఎచ్ఓ డాక్టర్ రాహుల్ హెచ్చరిక

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న, అర్హత లేని సిబ్బందితో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ ఆస్పత్రులపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. రాహుల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రోగ్రామ్ ఆఫీసర్ (క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం), హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ లతో కలిసి నల్గొండలోని ఆర్.పి. రోడ్డు, దేవరకొండ రోడ్డులోని పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

### నవ్య హాస్పిటల్‌పై వేటు...

ఆర్.పి. రోడ్డులోని నవ్య హాస్పిటల్ ఆరోగ్యశ్రీ పథకంలో ఎంపానెల్ అయినప్పటికీ, 50 పడకల ఆసుపత్రికి ఉండాల్సిన కనీస ప్రమాణాలు పాటించడం లేదని తనిఖీల్లో తేలింది.



అర్హులైన వైద్యులు, సర్జన్లు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది లేకపోవడం, కేస్ షీట్లు–మెడికల్ రికార్డులు సరిగాలేకపోవడం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ లోపాలు, రోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం వంటి తీవ్ర ఉల్లంఘనలను అధికారులు గుర్తించారు. అంతేకాక, అర్హత కలిగిన రేడియాలజిస్ట్ లేకుండానే అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్ నిర్వహిస్తున్నట్లు ఆధారాలు లభించాయి. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం–2010, నిబంధనలు–2022 ప్రకారం ఈ ఆసుపత్రిలో ఒపీ , ఐపీ ఎమర్జెన్సీ, సర్జరీలు సహా అన్ని రకాల వైద్య సేవలను తదుపరి ఆదేశాల వరకు తక్షణమే నిలిపివేయాలని డిఎంహెచ్ఓ ఆదేశించారు.

### ఉదయ్ హాస్పిటల్ సీజ్....

దేవరకొండ రోడ్డులోని పలు ఆస్పత్రుల్లో జరిపిన తనిఖీల్లోనూ దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఉదయ్ హాస్పిటల్ లో అర్హత కలిగిన డాక్టర్లు లేకుండా, అర్హత లేని సిబ్బందితోనే ఆసుపత్రిని నడుపుతుండటంతో ఆసుపత్రిని తక్షణమే మూసివేయాలని (సీజ్) ఆదేశించారు.

### శ్రీ సత్య డెంటల్ క్లినిక్...

అధిక ఫీజుల ఫిర్యాదులపై తనిఖీ చేయగా, ఇక్కడ కూడా అర్హత కలిగిన వైద్యులు లేకుండానే చికిత్సలు అందిస్తున్నట్లు తేలింది.

### పల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్...

డ్యూటీ మెడికల్ ఆఫీసర్ , అర్హత గల నర్సులు లేకపోవడమే కాకుండా, సెల్లార్‌లో నిబంధనలకు విరుద్ధంగా ల్యాబొరేటరీని నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. విజయదుర్గ హాస్పిటల్... ఆరోగ్యశ్రీకి సంబంధించిన కనీస నిబంధనలు, ప్రమాణాలు పాటించకపోవడంపై అధికారులు మండిపడ్డారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఉపేక్షించం...( డీఎంహెచ్ఓ డాక్టర్ కె. రాహుల్)

ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ కె. రాహుల్ మాట్లాడుతూ.. నిబంధనలు అతిక్రమించి, కనీస అర్హతలు లేని సిబ్బందితో వైద్యం చేస్తూ రోగుల ప్రాణాలను ప్రమాదంలో పడేసే ఆస్పత్రులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధిక ఫీజుల దోపిడీకి పాల్పడినా, చట్ట ఉల్లంఘనలు చేసినా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం, పీసీపీఎన్‌డీటీ చట్టాల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవం



సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాటిపల్లిలో ఘనంగా బోనాల ఉత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పోతురాజుల వేషాధారణతో డబ్బు కొడుతూ ఆటపాటలతో దండకాలు వేస్తూ సాంస్కృతిక నృత్యాలతో అలరించారు. పాఠశాల వాతావరణమంతా ఎంతో ఆనందమయంగా కోలాహలంగా నిలిచింది. ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బోనాల పండుగ యొక్క గొప్పతనాన్ని ఎందుకు జరుపుకుంటారు ?ఎలా జరుపుకుంటారు? అనే విషయం గురించి ఎంతగానో కొనియాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో సంతోషాన్ని వ్యక్తపరచడం జరిగింది. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండపాక మోడల్ స్కూల్‌లో పురుగుల అన్నం

## యు స్ ఫ్ ఐ జిల్లా కార్యదర్శి గుడికందుల రవి ఆగ్రహం

అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 07:



కొండపాకలోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను యుఎస్ఎఫ్ఐ (భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి గుడికందుల రవి మాట్లాడుతూ విద్యార్థులు తినే భోజనంలో పురుగులు వస్తున్నాయని, అలానే వారికి సరిపడా కోడిగుడ్లు కూడా ఇవ్వడం లేదని విద్యార్థులు తమ దృష్టికితీసుకొచ్చారన్నారు.
పిల్లలఆరోగ్యంతోచెలగాటమాడుతున్న కాంట్రాక్టర్లు, అధికారులపై వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే నాణ్యమైన భోజనం అందించకపోతే యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వినయ్,రాకేష పాల్గొన్నారు.

# ఎలబాక విద్యార్థికి జిల్లా స్థాయి ఎలక్యూషన్‌లో ద్వితీయ బహుమతి



వీణవంక, ఆగస్టు 7 ( అక్షర కలం ):

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఎలక్యూషన్ పోటీలలో వీణవంక మండలం ఎలబాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పులిపాక జోసెఫ్ జిల్లా పరిధిలో ద్వితీయ బహుమతి సాధించాడు. ఈ సందర్బంగా జోసెఫ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పావని మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు వివిధ సాంస్కృతిక, విద్యా పోటీలలో చురుకుగా పాల్గొని ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమని అన్నారు. జోసెఫ్ సాధించిన ఈ విజయం పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థిని ఉపాధ్యాయులు ఎం. సతీష్, కడవెరుగు సత్యం, మహేందర్, బల్బీర్ సింగ్, స్వరూప, రాణి అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నం "చేనేత" కళ ..మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్

రాయికల్ ఆగస్టు 7 (అక్షర కలం)

భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా నిలిచింది "చేనేత" కళ అని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు. శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. మనిషికి నాగరికతను అద్దింది నేత కార్మికులని పేర్కొన్నారు.



దేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రాచీన కాలం నుంచే మన దేశంలో మగ్గాల ద్వారా చేనేత ఉత్పత్తి జరిగిందని మొదట్లో ఈ విధానంతో వస్త్ర ఉత్పత్తికి చాలా సమయం పట్టేదన్నారు. ఇంగ్లాండ్ కు చెందిన జాన్ కే 1733 లో ఫ్లై షటిల్ ను కనిపెట్టాక మగ్గం ద్వారా వస్త్రాల ఉత్పత్తి సామర్థ్యం బాగా పెరిగింది అన్నారు.1801 లో జోసెఫ్ ఎం జాకార్డ్ పెద్ద డిజైన్లు రూపొందించే పరికరాన్ని తయారు చేయగా ప్రస్తుతం చేనేత రంగంలో ఉపయోగిస్తున్నారని ఆ పరికరాన్ని జాకార్డ్ గా పిలువ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి ఆడెపు నర్సయ్య,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,ఉపాధ్యక్షులు సింగని సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,కోశాధికారి బొమ్మ కంటి నవీన్,సంయుక్త కార్యదర్శి గంట్యాల ప్రవీణ్,మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం,మున్సిపల్ కౌన్సిలర్లు,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వివరాల సేకరణను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

## రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్లికేరి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 07:

జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీకి అవసరమైన గ్రామ డైరెక్టరీ, పట్టణ డైరెక్టరీ వివరాల సేకరణను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్లికేరి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జన గణన సంచాలకులు భారతి హోళ్లికేరి మాట్లాడుతూ, భారత ప్రభుత్వ రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్ కార్యాలయం–న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర జనగణన సంచాలకుల కార్యాలయం మార్గదర్శకాల మేరకు జిల్లాల పరిధిలో అన్ని చార్జ్‌ల పరిధిలో ఫీల్డ్ ఫంక్షనరీలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణల ద్వారా సమాచార సేకరణ, నమోదు ప్రక్రియలో ఏకరూపత, ఖచ్చితత్వం, నాణ్యతను నిర్ధారించేందుకు సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలు, పట్టణాలకు సంబంధించిన విద్య, ఆరోగ్యం, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు, రవాణా, బ్యాంకింగ్ సేవలు, పోస్టల్ సేవలు, వ్యవసాయం, మార్కెటింగ్ సౌకర్యాలు, సామాజిక, ఆర్థిక మౌలిక వసతులు, ప్రభుత్వ సేవలు తదితర అంశాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ వెబ్ పోర్టల్‌లో నమోదు చేసే విధానంపై క్షేత్ర సిబ్బందికి తగు శిక్షణ అందించాలని తెలిపారు. చార్జ్ అధికారులు తమ పరిధిలోని ఫీల్డ్ ఫంక్షనరీలకు అవసరమైన సాంకేతిక సహకారం అందించడంతో పాటు, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతి గ్రామం, పట్టణానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. నమోదయ్యే ప్రతి సమాచారం సంపూర్ణంగా, ఖచ్చితంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ



వహించాలని తెలిపారు. హ్యాండ్ బుక్ పార్ట్ – ఎ లో గ్రామ, పట్టణ డైరెక్టరీలు, పార్ట్ – బి లో ప్రాథమిక గణన సారాంశం ఉంటాయని తెలిపారు. మొబైల్ యాప్, వెబ్ పోర్టల్, అవసరమైతే భౌతిక షెడ్యూల్ ద్వారా సమాచార సేకరణ జరుగుతుందని తెలిపారు. ఛార్జ్ అధికారుల బాధ్యతలు, ఫీల్డ్ సిబ్బంది నియామకం, యూజర్ ఐడీల సృష్టి, శిక్షణ నిర్వహణ, ఫీల్డ్ వర్క్ పర్యవేక్షణ, డేటా ధృవీకరణ, గౌరవ వేతనాల పంపిణీ, నిర్ణీత గడువులో పనుల పూర్తి వంటి అంశాలు పొందుపరచబడి ఉంటాయని, డేటా నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామ, పట్టణ కోడ్లు సక్రమంగా నమోదు చేయాలని, తప్పనిసరి వివరాలన్నీ నమోదు చేయాలని, డూప్లికేట్ సమాచారం లేకుండా సంబంధిత శాఖల రికార్డులతో సరిపోలే విధంగా సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు. డేటా భద్రత పరంగా యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను గోప్యంగా ఉంచాలని, అధికారిక యాప్, పోర్టల్ మాత్రమే ఉపయోగించాలని, అధికారిక సమాచారాన్ని సోషల్ మీడియా, వ్యక్తిగత మెసేజింగ్ ద్వారా పంచరాదని, పని పూర్తయిన వెంటనే లాగ్ అవుట్ చేయాలని తెలిపారు. అలాగే ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం సహాయ వ్యవస్థ అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, సంబంధిత అధికారులు హాజరయ్యారు. అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జనగణన హ్యాండ్‌బుక్ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల రూపకల్పన, మౌలిక వసతుల అభివృద్ధి, విధాన నిర్ణయాలు, పరిశోధనలకు ప్రామాణిక సమాచార గ్రంథంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగస్వాములైన అన్ని చార్జ్ అధికారులు, ఫీల్డ్ ఫంక్షనరీలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, సమాచార సేకరణ, వెబ్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియను నిర్దేశిత గడువులోగా విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాకు సంబంధించిన గ్రామీణ, పట్టణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, మౌలిక వసతులపై సమగ్ర సమాచారాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి, భవిష్యత్ ప్రణాళికాబద్ధ అభివృద్ధికి బలమైన పునాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేంద్ర రాథోడ్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, ముఖ్య ప్రణాళిక అధికారి, ఉప గణాంక అధికారి రాజేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పేదలకు ఉపాధీ దూరంచేస్తున్న కేంద్రం

## జైలు భరోతో పేదల సత్తా చూపాలి -- వ్యకాస నేత కొండబోయిన నాగేశ్వరరావు

అక్షర కలం/ కారేపల్లి:

కారేపల్లి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఉపాధిని దూరం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. కార్మిక, కర్షక, రైతు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదిన నిర్వహిస్తున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం కారేపల్లిలో ప్రచారం నిర్వహించారు.



ఈసందర్బంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా రైతాంగ వ్యతిరేక చట్టాలను తీసుకువస్తోందన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను బలహీనపరిచే ప్రయత్నంలో భాగంగా కొత్త బిల్లులను తీసుకువచ్చి ఉపాధి అవకాశాలను దూరం చేస్తోందని తెలిపారు. ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయులకు రక్షణ కల్పిస్తున్న కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకువచ్చి కార్మిక హక్కులను హరించడంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే కుట్ర జరుగుతోందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వ విధానాలతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పేదల సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కే.నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కేసగాని ఉపేందర్, ఎనమనగండ్ల రవి, ముండ్ల ఏకాంబరం పాసిని నాగేశ్వరరావు, నాగమణి, కమల, రాధ, హుస్సేన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ జన్మనిస్తుంది హెల్మెట్,పునర్జన్మనిస్తుంది... వెహికల్ ఇన్స్పెక్టర్ "సంఘం.వెంకటపుల్లయ్య"

అక్షర కలం / భద్రాచలం

భద్రాద్రిజిల్లాభద్రాచలంరోడ్డుప్రమాదాల నివారణలో ట్రాఫిక్ నిబంధనల అమలు కీలకమని,ప్రతివాహనదారుడుబాధ్యతాయుతంగావ్యవహరించాలని,రోడ్డుభద్రతప్రతిఒక్కరుబాధ్యత అంటూ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం.
వెంకటపుల్లయ్య,తెలియజేశారు.అదేవిధంగాట్రాఫిక్.రూల్స్‌పైని




ర్వహించిన అవగాహన కార్యక్రమంలోఆయన పాల్గొనివాహనదారులకుపలుసూచనలు చేశారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ,మద్యంసేవించివాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలుసైతంప్రమాదంలోపడతాయని,డ్రంక్ అండ్.డ్రైవ్‌కుఎట్టిపరిస్థితుల్లోనూపాల్పడరాదనిహెచ్చరించారు.ట్రాఫిక్.నిబంధనలనుఉల్లంఘించే వారిపైచట్టపరమైనచర్యలుతప్పవని స్పష్టంచేశారు.ద్విచక్రవాహనదారులు నాణ్యమైన ఐఎస్ఐ మార్కుగల హెల్మెట్‌నుతప్పనిసరిగాధరించాలని, నాలుగుచక్రాలవాహనదారులుసీట్‌బెల్ట్ వినియోగించాలనిసూచించారు. అతివేగం,నిర్లక్ష్య డ్రైవింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్,మైనర్లతోవాహనాలు నడిపించడంవంటిప్రమాదకరచర్యలకుదూరంగాఉండాలనికోరారు.అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్,రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్సీ),బీమా,కాలుష్య నియంత్రణ (పీయూసీ) వంటివాహన పత్రాలు ఎల్లప్పుడూ చెల్లుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగాతగ్గించవచ్చనిఅన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పలువురు వాహనదారులు పాల్గొని ట్రాఫిక్ భద్రతకు సంబంధించిన సూచనలు తెలుసుకున్నారు.

# అయోధ్య వర్ధంతి సభకు హాజరైనా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

## సరెడ్డి పుల్లారెడ్డి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు.

అక్షర కలం/ పినపాక.

సిపిఐ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, దివంగత నేత, కీర్తిశేషులు కామ్రేడ్ బొల్లోజుఅయోధ్య చారి స్థూపావిష్కరణ,ప్రథమ వర్ధంతి సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి, హాజరైన వివిధ పార్టీల నాయకులు, సిపిఐ రాష్ట్ర ,జిల్లా నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు,గ్రామాల ప్రజలు,సహకరించిన ప్రతి ఒక్కరికి,




కార్యక్రమానికి వచ్చినటువంటి పట్టణ పురప్రముఖులు,విద్యావంతులు, వ్యాపారస్తులు,స్వచ్ఛంద సంస్థలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు,కుల సంఘాల నాయకు లు,స్వచ్ఛంద సంస్థలు ,రాజకీయాల కి అతీతంగా వచ్చినటువంటి అశేష జన వాహినికి,పత్రికా సోదరులు ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా,పోలీస్ డిపార్ట్మెంట్ మహిళలు,యువకులు,కార్మికులు,బి టి పి ఎస్ ఉద్యోగులు,సింగరేణి కార్మికులు,విద్యార్థులు,ఉద్యోగులు, ప్రతి ఒక్కరూ, సహకరించిన ప్రతి ఒక్కరికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి,సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబా బు,జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు,వైరాంగోపాల్ ఎడారి రమేష్, సోందే కుటుంబరావు, సర్పంచులు బాడిస కల్పన ,చీడం ఉషారాణి,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు,సిపిఐ మండల సహాయ కార్యదర్శి వేరుపుల నరేష్,పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, ఎస్కె సర్వర్,గిరిజన సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు,వజ్జ వెంకటేశ్వర్లు,కన్నెబోయిన ప్రసాద్,మాజీ సర్పంచ్ బాడిస సతీష్, ఉప సర్పంచ్ పులిగిల్ల రమేష్, నోముల రవి,రాయల బిక్షం,కొత్తపల్లి సీతారాములు,బోలగాని సమ్మక్క, కోడిమేల సుజాత,బోసెట్టి సంపత్, ఎస్వి నాయుడు ఆధార్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యతను నాటక ప్రదర్శన ద్వారా వివరించిన జిజిహెచ్ మహేశ్వరం వైద్య అధికారులు:

## ముఖ్యఅతిథిగా మహేశ్వరం జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ బి నాగేందర్.

హైదరాబాద్ కరస్పాండెంట్:( అక్షర కలం, ఆగస్టు 7,)

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలు మహేశ్వరం జిజిహెచ్ ఆసుపత్రిలో ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం సుపరిండెంట్ డాక్టర్ బి నాగేందర్ గారు హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాల వల్ల శిశువు మరణాలు తగ్గించవచ్చని శిశువులకు సంపూర్ణ పోషణ అందించవచ్చు అని ఆయన పేర్కొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను మహేశ్వరం ఆసుపత్రిలో ఒక నాటక ప్రదర్శన ద్వారా తెలియపరచామని తెలియజేశారు. ఈ వారోత్సవాల సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహించిన వివిధ పోటీలలో విజేతరైన విద్యార్థులకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మహేశ్వరం సూపరింటెండెంట్, మరియు సి ఎస్ ఆర్ ఎమ్ ఓ, మరియు పీడీ ఆర్టిక్స్ విభాగాధిపతి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ముఖ్యంగా ఈ వేడుకల చివరి రోజు ఆసుపత్రి నర్సింగ్ విద్యార్థులు మరియు ఇంటర్న్లు వారు తల్లిపాల ప్రాముఖ్యతను చాటి చెప్పే సందేశాత్మక నాటిక మహిళలకు బాలింతలకు విశేషంగా ఆకట్టుకుంది.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ప్రజా సమస్యలపై శ్రద్ధపెట్టని పార్లమెంటు !

పార్లమెంట్ సమావేశాలు నానాటికీ దిగజారి పోతున్నాయి. అధికార, విపక్షాల పట్టుతో సమావేశాలు సాగడం లేదు. గందరగోళం మధ్యనే ప్రభుత్వం బిల్లులు పాస్ చేసుకుంటూ పోతోంది. విపక్షం కూడా తాము పట్టిన కుందేటికి మూడేకాళ్లు అన్నచందంగా సాగుతోంది. చర్చలు జరక్కుండా ప్రజాధనం వృథా చేస్తున్నారు. వర్షాకాల సమావేశాలు కూడా ఎలాంటి పురోగతి లేకుండా ముగింపు దశకు చేరుకున్నాయి. అసలు మోడీ హయాంలో చర్చలు సాగడం లేదని అనుకుంటుంటే విపక్షం అంతకుమించి అన్నట్లుగా పార్లమెంట్ స్తంభనకే పట్టుబడతోంది. ఇది నిజంగా పార్లమెంట్ చరిత్రలో మాయని మచ్చగా నిలిచిపోవడం ఖాయం. ఎందుకంటే గత కొన్ని ఏళ్లుగా పరిశీలన చేస్తే అసలు చర్చలు సాగడం లేదు. అర్థవంతమైన చర్చలు అస్సలు చేయడం లేదు. విపక్షలు పార్లమెంట్‌లో గందరగోళం సృష్టించి, పార్లమెంట్ బయట ఆందోళనలు చేస్తున్నాయి. పార్లమెంట్‌లో ఎన్నో అవకాశాలు ఉంటాయి. ఎన్నో రూల్స్ ఉంటాయి. వారు చర్చించాల్సిన విషయాలను ఈ పద్దతిలో చర్చించడం లేదు. కేవలం రాజకీయం క ఓసం రచ్చ మార్గాన్ని ఎన్నుకున్నాయి. ఇకపోతే స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్ష పాతంగా ఉంటే చట్టసభల్లో అర్థవంతమైన చర్చకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా ఇదే వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాలో అయినా, ఎన్‌డిఎ హయాంలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఎక్కడ ఏ సమస్యలు లేవనెత్తుతాయా అని ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేసేవి. నీలం సంజీవరెడ్డి, బలరామ్ జాకఢ్, శివరాజ్ పాటిల్, పిఎ సంగ్మా ఇలా ఎందరో స్పీకర్లు సభాధ్యక్షస్థానానికి వన్నె తెచ్చారు. సమస్యలపై చర్చలకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ చర్చలంటే విపక్షం నుంచే అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గత 12 ఏళ్లుగా అంటే..మోడీ అధికారం చేపట్టిన తరవాత చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోయింది. అర్థవంతం కాదు కదా అసలు చర్చలకే ఆస్కారం కనిపించడం లేదు. విపక్షం నుంచి ఎవరైనా లేస్తే..స్పీకర్ మైక్ కట్ చేయడం అలవాటు చేసుకున్నారు. అలాంటప్పుడు ప్రజలు ఏమనుకుంటున్నారో ఎలా తెలుస్తుంది. నిజానికి ప్రభుత్వమే చర్చలకు ఆహ్వానించాలి. తమ పాలనా విధానాలపై ప్రజల్లో ఎలాంటి ప్రభావం ఉందో అన్నది తెలుసుకోవాలి. అయితే మోడీ ప్రభుత్వం సమస్యలపై చర్చలను కోరుకోవడం లేదు. చర్చ జరిగితే సమాధానం ఇవ్వడం, ఇరుకున పడడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది అర్థం అవుతోంది. ఇలాంటి సందర్భాల్లో స్పీకర్ జోక్యం చేసుకుని ప్రతిపక్ష సభ్యులతో మాట్లాడడం, వారిని అనునయించడం జరిగేది. వారు ఏం కోరుకుంటున్నారో మైక్ ఇవ్వడం ద్వారా తెలుసుకోవచ్చు. కానీ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏదేని సమస్యపై లేచి నిలబడితే మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన అరోపణ. కనీసం విపక్షనేతకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారని విపక్ష సభ్యులు పదేపదే అరోపిస్తున్నారు. సమావేశాలను ప్రత్యక్షం గా వీక్షించే వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఇక ఈ సీజన్‌లో అసలు విపక్ష సభ్యులు కూడా మాట్లాడకుండా పోడియం వద్దకు రావడం, నినాదాలు చేయడం, వెళ్లిపోవడం అలవాటు చేసుకున్నారు. దీంతో స్పీకర్ కూడా సభను వాయిదా వేసి పోతున్నారు. ఇంత జరుగుతున్నా ప్రధాని మోడీ సభకు హాజరు కావడం లేదు. విద్యార్థుల సమస్యలు కావచ్చు, ఇతర సమస్యలు కావచ్చు..ప్రధాని మాట్లాడడం లేదు. కేవలం సోషల్ మీడియా ద్వారా తన భావాలను వెల్లడిస్తున్నారు. బలాల సంఖ్య ఎలా ఉన్నా విషయం మాత్రం ప్రజలకు కూడా అర్థం అవుతోంది. పార్లమెంట్ సమావేశాలు ఎన్ని రోజులు జరిగినా మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ సాగడం లేదు. దేశంలో అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అనేక సమస్యలు ఉన్నాయి. సమావేశాల్లో అనేక అంశాలపై చర్చకు అవకాశం ఉంటుంది.కానీ విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. కేవలం ప్రధాని పడికట్టు పదాలతో ఇచ్చే ఉపన్యాసమే ప్రధాన వార్తగా చలామణి అవుతుంది. వికసిత భారత్, ఆత్మనిర్భర భారత్ వంటి పడికట్టు పదాలు తప్ప దేశం పురోగతికి సంబంధించి న అంశాలపై చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వాజ్‌పేయ్, పివి నరసింహారావు, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న సమయాల్లోనూ పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు సాగేవి. కానీ ప్రస్తుతం చర్చలకు ఆస్కారం లేకపోవడంతో విపక్ష ఎంపిలు పోడియం వద్ద ఆందోళన చేయడం, సభనుంచి బయటకు రావడం రివాజుగా మారింది. ఇకపోతే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయంలో ఎందుకనో విపక్షం వైపు చూడడం మానేశారు. విపక్ష సభ్యుల ప్రస్తావనలకు స్పందించడం లేదు. ఇది ఆయన ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అంతేకాదు...తన వైఖరిని మార్చుకుని ప్రజలకోసం పార్లమెంట్ అన్నది గుర్తించాలి. రాజకీయంగా ఎన్ని విభేదాలు



ఉన్నా, పార్లమెంటులో చర్చలు జరగాలి. అర్థవంతమైన చర్చలకు ఆస్కారం ఉండాలి. స్పీకర్ అలాంటి అవకాశం కల్పించాలి. గతంలో పనిచేసిన స్పకీర్లు అనుసరించిన తీరును నడవాలి. అప్పుడే పార్లమెంట్ సమావేశాలకు అర్థం ఉంటుంది. అధికార బిజెపి కూడా ప్రజాస్వామ్యబద్దంగా పనిచేయడానికి సిద్దంగా ఉండాలి. గత పదేళ్లతో పోలిస్తే 2024 ఎన్నికల్లో బిజెపి బలం గణనీయంగా పడిపోయింది. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతున్నామని గుర్తించాలి. ఇంకా మభ్య పెట్టే పనులతో ప్రజల్లో మరింత పలచన కాకుండా చూసుకుంటే మంచిది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రధాని సభకు రావడం మర్యాద. విపక్షాలకు కూడా ఆయన సూచనలు చేయవచ్చు. కానీ మంత్రులతోనే పనికానిచ్చేద్దాఆమంటే సరికాదు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. దీనిని గుర్తించకుంటే ప్రజలు తగిన సమయంలో స్పందిస్తారు.

# డ్యూటీ డాక్టర్ స్థానంలో మరొక నకిలీ డాక్టర్ విధులు నిర్వహిస్తున్న ఘటన పై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆగ్రహం

### మంత్రి అధ్యక్షతన జిల్లా ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం

### జిల్లాలో క్షేత్రస్థాయిలో చేపట్టిన చర్యలపై చర్చ

**అక్షర కలం, అందోలు:**

అందోలు నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట ఏరియా ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ స్థానంలో విధుల్లో మరొక నకిలీ డాక్టర్ విధులు నిర్వహిస్తున్న ఘటన పై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ డీసీహెచ్ఎస్ ఆస్పత్రి సూపరింటెండెంట్ లపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
శుక్రవారం మంత్రి అధ్యక్షతన సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సమీక్ష సమావేశంలో ఆరోగ్యం, విద్య, ఇరిగేషన్, త్రాగునీరు, వ్యవసాయం, రెవెన్యూ, మహిళా శిశు సంక్షేమ శాఖల వారిగా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాల అమలుపై చర్చ కొనసాగింది.
జిల్లాలో వైద్య, ఆరోగ్య సేవల బలోపేతంపై మంత్రి దామోదర్ రాజనర్సింహ క్షేత్రస్థాయిలో చేపట్టిన చర్యలపై చర్చించారు. అలాగే కంకోల్, సింగితం పీహెచ్ సీల ప్రారంభోత్సవం పై డిఎంహెచ్ఓ చర్చించారు. బర్దిపూర్, సుల్తాన్ పూర్, నేరడిగుంట పీహెచ్ సీల భవన నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణ, చేపట్టిన చర్యలు, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా జిల్లాలో నమోదైన కేసులను ఆయన అడిగి తెలుసుకున్నారు. మందులు, ఎక్విప్మెంట్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, డ్రగ్స్ లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.
సంగారెడ్డి నర్సింగ్ కాలేజీ, పటాన్ చెరు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, జహీరాబాద్ ఎంసీహెచ్ లను త్వరలో



ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి జిజిహెచ్, మెడికల్ కాలేజీ లలో వైద్య సౌకర్యాల పై మంత్రి చర్చించారు. జిజిహెచ్ లో అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా సీఎంఎస్ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్య శాఖలో చేపట్టిన కార్యక్రమాల పై మంత్రి సమీక్షించారు. జిల్లాలో 1 లక్ష 30 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని జిల్లా విద్య శాఖ అధికారి తెలిపారు. అన్ని ప్రభుత్వ స్కూల్స్ లలో మిడ్ డే మిల్స్ అందిస్తున్నామన్నారు. కంది, పటాన్ చెరు, సంగారెడ్డి మండలాల్లో బ్రేక్ ఫాస్ట్ ను విద్యార్థులకు అందిస్తున్నామని సమీక్షలో ఆయన తెలిపారు. కేజీబీవీ, మోడల్ స్కూల్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. స్కూల్ లలో డ్రింకింగ్ వాటర్, డ్రైనేజ్, మరుగు దొడ్ల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సారించాలని వెల్లడించారు. పీహెచ్ సీలు, అంగన్వాడిలు, స్కూల్స్, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, జెడ్పిహెచ్ఎస్ లలో డ్రింకింగ్ వాటర్, డ్రైనేజ్, మరుగు దొడ్ల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ పై మంత్రి దామోదర్ సమీక్షించారు. సంక్షేమ హాస్టల్స్ పనితీరు మెరుగు పడాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ హాస్టల్ ల భవనాల నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు. అద్దె భవనాలలో నడుస్తున్న ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ వివరాలను అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుల జారీ పై మంత్రి ప్రధానంగా చర్చించారు. ఈ నెల 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం పై అధికారులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా పై కూడా ఆయన చర్చించారు. మంజీర, సింగూరు ప్రాజెక్టులో నీటి మట్టం పై మంత్రి ఆరాతీశారు. బోరంచ, భూచారెడ్డి పల్లి ఇంటెక్ వెల్ ల ద్వారా నీటి సరఫరా పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా వాస్తవికత ను దృష్టిలో పెట్టుకొని రానున్న రోజుల్లో ఎదురయ్యే పరిస్థితులపై యాక్షన్ ప్లాన్ ను రూపొందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ సంబంధిత అధికారులను ఆదేశించారు. మెదక్ జిల్లాలో 876 గ్రామాలు, సంగారెడ్డి 852 గ్రామాలు, 9 మున్సిపాలిటీ లు జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గ వర్గాల పరిధిలోని 472 గ్రామాలలో మెరుగైన మంచి నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## గద్దర్ జీవితం నేటి యువతకు స్ఫూర్తి కావాలి....

- జిల్లాకు గద్దర్ పేరును నామకరణం చేయాలి....
- పాఠ్యపుస్తకాలలో గద్దర్ జీవిత చరిత్రను రాయాలి....
- తెలంగాణ సాంస్కృతిక చైర్పర్సన్ గుమ్మడి డాక్టర్ వెన్నెల....

**మెదక్, ఆగస్టు 07( అక్షర కలం):**

గద్దర్ చరిత్ర నేటి యువతరానికి ఒక స్ఫూర్తి కావాలని నిత్యం పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం పరితపించే వ్యక్తి గద్దర్ ఆయన పాటలు దోపిడీ సమాజాన్ని ఎదిరించే విధంగా నేటి యువత కు స్ఫూర్తి కావాలని తెలంగాణ సాంస్కృతిక చైర్పర్సన్ గుమ్మడి డాక్టర్ వెన్నెల అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో గద్దర్ మూడవ వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసే స్థలంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాలు పలు రాజకీయ నాయకులు జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాలల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మల మైసయ్య జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బండారు గంగాధర్, సీనియర్ జర్నలిస్టు బొందుగుల నాగరాజులు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో గద్దర్ పేరును నామకర్ధం చేయాలని రద్దరి విగ్రహాలకు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, మెదక్ జిల్లా కేంద్రంలో



ఏర్పాటుచేస్తూ పాఠ్యపుస్తకాలలో గద్దర్ చరిత్రను రాయాలని వారు డిమాండ్ చేశారు. ట్యాంక్ బండ్ పైన గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక రథసారథి గుమ్మడి డాక్టర్ వెన్నెల మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా గద్దర్ పాట ద్వారా ప్రజలను చైతన్య పరిచినా ప్రజా యుద్ధనౌక గద్దర్ అని, ఆయన జీవితాంతం పీడిత ప్రజల కోసం పోరాటం చేసిన వ్యక్తి గద్దర్ తన జీవితాంతం అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని అని అన్నారు.తన ఆట, పాటలతో దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచిన గద్దర్, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రజల్లో చైతన్యం నింపి ఉద్యమానికి ఊపిరి పోసిన గొప్ప ప్రజాకవి అని కొనియాడారు. గద్దర్ జన్మించిన మెదక్ జిల్లాకు ఆయన పేరును ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని ప్రజా సంఘాల తరఫున డిమాండ్ చేశారు. గద్దర్ ఆశయాలను భావితరాలు కొనసాగించాలని, ఆయన చూపిన సామాజిక న్యాయం మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలనిపిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నర్సింహ చారి కార్యదర్శి సంగమేశ్వర్ లను తెలంగాణ సాంస్కృతిక రథసారథి డాక్టర్ వెన్నెల అధ్యక్ష కార్యదర్శులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాలల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్ష కార్యదరిలు బొమ్మల మైసయ్య, సీనియర్ జర్నలిస్టులు ఆకుల పెంటయ్య, జర్నలిస్టు బొందుగుల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు గంట సంపత్, జుబేర్, కాంగ్రెస్ నాయకుడు మహేందర్ రెడ్డి, మెదక్ జిల్లా టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు శంకర్ దాయల్ చారి, సీనియర్ జర్నలిస్ట్ కే బాలేశ్వరరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు రాధా కిషన్ , మనోహర్, ఇసాక్, రవిశంకర్ బీఎస్పీ రాష్ట్ర నాయకులు అప్పాజీపల్లి సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు అస్తరు గల్లా బాల్ రాజు, గజ్జల ప్రేమ్ కుమార్, దాసు, మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరసింహ చారి ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్, దళిత ప్రజా సంఘాల నాయకులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా నుంచి తొలగించే ప్రతి పేరును రాజకీయ పార్టీల బీ.ఎల్.ఏ.లు పరిశీలించాలి .. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

### జిల్లాలో 89.56 శాతం ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి

**జగిత్యాల, ఆగస్టు 7 (అక్షర కలం)**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఓటరు జాబితా నుంచి తొలగించే ప్రతి పేరును రాజకీయ పార్టీల బీ.ఎల్.ఏ.లు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన ఎస్ఐఆర్ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో మొత్తం 7,21,032 మంది ఓటర్లలో ఇప్పటివరకు 6,45,737 మంది ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ చేయడం ద్వారా



89.56 శాతం ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో 13,885 మంది మరణించిన ఓటర్లు, 47,142 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు, 2,482 మంది గుర్తించలేని (అన్‌ట్రేసబుల్) ఓటర్లు, 11,234 మంది ఇప్పటికే ఇతర ప్రాంతాల్లో నమోదైన ఓటర్లు గుర్తించినట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల ప్రకారం ప్రతి పోలింగ్ స్టేషన్‌లో సగటున 50 నుంచి 100 మంది వరకు ఓటర్ల పేర్లు తొలగించే అవకాశం ఉన్నందున, రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు తొలగింపునకు గురవుతున్న ప్రతి పేరును పరిశీలించి సంబంధిత రికార్డులపై సంతకాలు చేయాలని సూచించారు. బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు పరస్పర సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన ఓటరు జాబితా సిద్ధమవుతుందని అన్నారు.
జిల్లాలో సుమారు 43 వేల మంది ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించినప్పటికీ మ్యాపింగ్ లింక్ అందుబాటులో లేకపోవడంతో, వారికి నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన 12 రకాల ధ్రువీకరణ పత్రాల్లో ఏదైనా ఒకటి సమర్పిస్తే వారి పేర్లను ఓటరు జాబితాలో చేర్చేందుకు అవకాశం కల్పిస్తామని వివరించారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లను విభజిస్తూ జిల్లాలో 21 కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటును ప్రతిపాదించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురిస్తామని, సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తామని, వాటిని అక్టోబర్ 15 నాటికి పరిష్కరించి అక్టోబర్ 19న భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటరు జాబితా పరిశీలనలో చురుకుగా పాల్గొని, బీఎల్‌వోలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీకి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ లత, ఆర్.డి.ఓ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల శాఖ అధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 33 జిల్లాల్లో 33 మంది సమాచార హక్కు కమిషనర్లను నియమించాలి

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం


**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 07:**

సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా అమలయ్యేలా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు 33 మంది సమాచార హక్కు కమిషనర్లను నియమించాలని శుక్రవారం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం కల్పించవచ్చని, ప్రజలు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించేందుకు సమాచార హక్కు వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా ఒక సమాచార హక్కు కమిషనర్‌ను నియమించడం ద్వారా ప్రజలకు సమాచార హక్కు చట్టం మరింత సులభంగా అందుబాటులోకి వస్తుందని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, అప్పీళ్ల పరిష్కారానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి తోట శ్రీనివాస్, జాతీయ సహాయ కార్యదర్శి వంగల వివేకానంద, జాతీయ సహాయ కార్యదర్శి మార్క నవీన్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కో-కన్వీనర్ గడప కృష్ణ, తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్ పటేల్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దూడెం శ్రీనివాస్, డి విజయ భాస్కర్, అలిశెట్టి నర్సయ్య, రాథోడ్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



అక్షరకళం
తెలుగు దినపత్రిక

# ఆట



## అత్యంత ఖరీదైన ప్లేయర్‌గా
# బెన్ స్టోక్స్

న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్ ఓటమి అనంతరం ఇంటర్నేషనల్ క్రికెట్?కు వీడ్కోలు పలికిన ఇంగ్లాండ్ మాజీ టెస్టు కెప్టెన్, స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టబోతున్నారు. జూన్ 2026లో ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి తప్పుకున్న 35 ఏళ్ల ఈ లెజెండ్ ప్లేయర్, క్రికెట్‌కు పూర్తిగా దూరం కావడం లేదని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే వివిధ లీగ్‌లు, ఫ్రాంచైజీ టోర్నమెంట్లలో కొనసాగాలని నిశ్చయించుకున్నారు. రిటైర్మెంట్ ప్రకటించగానే నేరుగా కోచింగ్ లేదా కామెంట్రీ వైపు వెళ్లకుండా, యాక్టివ్ ప్లేయర్‌గానే మైదానంలో అడుగుపెట్టాలని ఆయన నిర్ణయించుకోవడం అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ టీ20 లీగ్ బిగ్ బాష్ లీగ్లో ఆడేందుకు బెన్ స్టోక్స్ విపరీతమైన ఆసక్తి చూపిస్తున్నారు. కోడ్ స్పోర్ట్స్ నివేదిక ప్రకారం.. అనేక బీబీఎల్ ఫ్రాంచైజీలు ఈ స్టార్ ఆల్‌రౌండర్‌ను తమ జట్టులోకి తీసుకునేందుకు తీవ్రంగా పోటీపడుతున్నాయి. ఇందులో 2026/27 సీజన్ కోసం బెన్ స్టోక్స్‌ను సైన్ చేసే రేసులో సిడ్నీ సిక్సర్స్ అందరికంటే ముందుంది. ఇంగ్లాండ్ మాజీ వైట్-బాల్ కోచ్ మాథ్యూ మోట్ ప్రస్తుతం సిడ్నీ సిక్సర్స్ జట్టుతో ఉండటం వారికొక పెద్ద అడ్వాంటేజ్‌గా మారింది. వీరిద్దరి కాంబినేషన్‌లోనే ఇంగ్లాండ్ జట్టు ఆస్ట్రేలియాలో 2022 టి20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఆనాడు మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో స్టోక్స్ నాటౌట్‌గా 52 రన్స్ చేసి మ్యాచ్ విన్నర్‌గా నిలిచారు. బెన్ స్టోక్స్‌కు బిగ్ బాష్ లీగ్ కొత్తేమీ కాదు. ఆయన గతంలో 2014/15 సీజన్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ తరఫున ఆడి తన సత్తా చాటారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సిడ్నీ సిక్సర్స్‌తో పాటు హోబార్ట్ హరికేన్స్ కూడా స్టోక్స్‌ను దక్కించుకోవాలని ఆరాటపడుతోంది. క్రికెట్ టాస్మానియా మేనేజ్‌మెంట్ ఇప్పటికే ఈ ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్‌ను తమ జట్టు వైపు తిప్పుకోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. ప్రస్తుతం స్టోక్స్ తన హోమ్ కౌంటీ అయిన డర్హామ్ జట్టు తరఫున కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో రాణిస్తున్నారు. ఈ భారీ డీల్ విలువ దాదాపు 600,000 ఆస్ట్రేలియన్ డాలర్లు ఉండవచ్చని సమాచారం. రాబోయే బీబీఎల్ సీజన్లలో కనీసం కొన్ని మ్యాచ్‌లకైనా స్టోక్స్ ఆడేలా ఒప్పందం కుదుర్చుకోవాలని క్రికెట్ ఆస్ట్రేలియా భావిస్తోంది. ఈ డీల్ గనుక పూర్తయితే, బిగ్ బాష్ లీగ్ చరిత్రలోనే అత్యంత భారీ ధర పొందిన విదేశీ క్రికెటర్‌గా బెన్ స్టోక్స్ ఆల్-టైమ్ రికార్డు సృష్టిస్తారు.






# ఐదేళ్ల ప్రయాణం చిరస్మరణీయం..

టీమిండియా ఫీల్డింగ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకున్న టీ దిలీప్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా తన ప్రయాణం ముగిసిందని, ఈ ఐదేళ్లు తన జీవితంలో మధుర జ్ఞాపకంగా మిగిలిపోతాయని పేర్కొన్నాడు.హైదరాబాద్‌కు చెందిన టీ దిలీప్ 2021లో టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. తన హయాంలో జట్టులో అద్భుతమైన మార్పు తీసుకొచ్చాడు. ముఖ్యంగా డ్రెస్సింగ్ రూమ్‌లో బెస్ట్ ఫీల్డర్ అవార్డ్‌ను ప్రవేశపెట్టి ఆటగాళ్లలో పోటీతత్వాన్ని పెంచాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 తర్వాత టీమిండియా ఫీల్డింగ్ ప్రమాణాలు పడిపోయాయి.ముఖ్యంగా ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనల్లో భారత జట్టు ఘోర పరాజయాలను చవిచూడటంతో టీ దిలీప్ కాంట్రాక్ట్‌ను బీసీసీఐ పొడిగించలేదు. దాంతో అతని స్థానంలో శుభదీప్ ఘోష్ నూతన ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే దిలీప్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సుదీర్ఘ పోస్ట్‌ను పంచుకున్నాడు. తనకు సహకరించిన కెప్టెన్లు, కోచ్‌లు, ఆటగాళ్లతో పాటు బీసీసీఐ కృతజ్ఞతలు తెలిపాడు.'ఈ ఐదేళ్ల ప్రయాణం గురించి చెప్పడానికి మాటలు సరిపోవు. టీమిండియా సపోర్ట్ స్టాఫ్‌లో చేరే ముందే.. నా సర్వస్వం ఇవ్వాలని భావించాను. తొలి రోజు నుంచి అదే లక్ష్యంతో పనిచేశాను. ఫీల్డింగ్ కోచ్‌గా జట్టుతో ప్రయాణం చేయడం పట్ల నేను కృతజ్ఞుడినై ఉంటాను. ఫీల్డింగ్ మెడల్ అనేది మా మనసులో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ మెడల్ ప్రదానం ద్వారా డ్రెస్సింగ్ రూమ్‌లో ఒక ఆహ్లాదకర వాతావరణం సృష్టించాం. ఫీల్డింగ్ కోచ్‌గా ఈ జ్ఞాపకాలు నా మదిలో ఎప్పటికి నిలిచిపోతాయి. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024, 2026, ఛాంపియన్స్ ట్రోఫీ 2025, ఆసియా కప్ 2023, 2025 ట్రోఫీలు గెలిచిన భారత జట్టులో నేను భాగమే. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023, వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ చేరిన జట్టులో కూడా ఉన్నాను. ఈ ప్రయాణం నాకెన్నో చిరస్మరణీయమైన జ్ఞపకాలను ఇచ్చింది. నాకు ఈ అవకాశం ఇచ్చిన బీసీసీఐకి ప్రత్యేక ధన్యవాదాలు.నాపై నమ్మకం ఉంచి కొనసాగించిన రాహుల్ ద్రవిడ్, గౌతమ్ గంభీర్‌కు కృతజ్ఞతలు. ఈ ఇద్దరితో కలిసి పనిచేయడం గొప్ప అనుభవం. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్.. కెప్టెన్లుగా ఉన్న సమయంలో భారత క్రికెట్‌కు నా వంతు సేవ చేయడాన్ని గొప్పగా భావిస్తున్నా. ఈ ప్రయాణంలో నాతో ఉన్న ప్రతీ ఆటగాడు, కోచ్, సహాయక సిబ్బందిలోని ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు. ఇప్పుడిక ఈ అధ్యాయం ముగిసిపోయింది. నా ప్రయాణం మాత్రం కొనసాగుతోంది.'అని టీ దిలీప్ ఏమోషనల్‌గా రాసుకొచ్చాడు.

అక్షరకళం
తెలుగు దినపత్రిక







## కరుప్ప విడుదల సమయంలో
# ఆర్థిక ఇబ్బందులు

ఇటీవల 'కరుప్పు'తో విజయాన్ని అందుకున్నారు అగ్ర కథానాయకుడు సూర్య. అయితే ఈ సినిమా సమయంలో ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులను, ఆ క్లిష్ట సమయంలో తన భార్య జ్యోతిక అందించిన మద్దతును తాజాగా గుర్తు చేసుకున్నారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సూర్య ఈ అంశంపై మాట్లాడారు. కరుప్పు సినిమా విడుదలకు ముందు చివరి నిమిషంలో ఆర్థిక పరమైన, పంపిణీ సమస్యలు ఎదురయ్యాయి. ఆ సమయంలో సినిమాను థియేటర్లలో ప్రదర్శించడం కోసం అదనపు రుణాలు తీసుకోవాల్సి వచ్చింది. అది మా కుటుంబానికి పెద్ద రిస్క్. కానీ, జ్యోతిక నాపై ఉంచిన నమ్మకమే నేను ధైర్యంగా ముందడుగు వేసేలా చేసింది. ఆ రిస్క్ విషయంలో ఆమె నాకు కొండంత అండగా నిలిచిందని సూర్య పేర్కొన్నారు. దీనిపై ఇదే ఇంటర్వ్యూలో జ్యోతిక స్పందిస్తూ.. ఆ సినిమా విషయంలో పూర్తి ఘనత సూర్యకే చెందుతుందన్నారు. నేను ఈ ప్రశంసను స్వీకరించను. మేము ఏ నిర్ణయమైనా కలిసే తీసుకుంటాం. పిల్లల పెంపకం విషయంలోనూ మేమిద్దరం ఎప్పుడూ ఒకే అభిప్రాయంతో ఉంటాం. ముందు మేం చర్చించుకుని తర్వాత పిల్లలకు వివరిస్తాం అని తెలిపారు.



# శూర్పణఖ పాత్ర సంక్లిష్టమైనది: రకుల్

మునుపెన్నడూ చేయని శూర్పణఖ అనే కొత్త పాత్రతో 'రామాయణ' సినిమాలో అలరించడానికి రకుల్ ప్రీత్ సింగ్ సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఓ అభిమాని 'మీరీ పాత్రను అంగీకరించడానికి కారణమేంటని అడగ్గా.. దీనికి సామాజిక మాధ్యమాల వేదికగా బదులిస్తూ.. ఓ పోస్ట్ పెట్టింది రకుల్. శూర్పణఖ పాత్రను ఒప్పుకోవడానికి కారణం ఆమెలోని సంక్లిష్టత. చరిత్ర తరచుగా ఆమెను కేవలం ఒకే ఒక్క ఘట్టం ద్వారా మాత్రమే గుర్తుంచుకుంటుంది. కానీ ఆమె కథ వెనుక అంతకు మించి ఎన్నో విషయాలు దాగి ఉన్నాయి. ఒక నటిగా ప్రేక్షకుల్లో ఇప్పటికే ఉన్న పాత ఆలోచలను, అభిప్రాయాలను మార్చేలా ఉండే వైవిధ్యమైన పాత్రలు చేయడం నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. అందుకే ఈ ఛాలెంజింగ్ పాత్రకు ఒకే చెప్పా.



# రామాయణపై అనుమానాలు ఉన్నాయి

నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న 'రామాయణ' చిత్రం విడుదలకు ముందే వివాదంలో చిక్కుకుంది. దిల్లీలోని శ్రీ రామ్‌లీలా మహాసంఘ్ అధ్యక్షుడు అర్జున్ కుమార్ ఈ సినిమాపై ఆందోళనను వ్యక్తం చేస్తూ.. చిత్ర బృందానికి లేఖ రాశారు. సినిమా విడుదలయ్యే ముందే తమకు చూపించాలని.. లేదంటే నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ చిత్రం హిందూ మత విశ్వాసాలను, మనోభావాలను దెబ్బతీసేలా ఉండకూడదనే ఉద్దేశంతో లేఖ రాస్తున్నట్లు అర్జున్ కుమార్ వివరించారు. టీజర్, ట్రైలర్ చూసిన తర్వాత తమకు కొన్ని విషయాల్లో అసంతృప్తి కలిగిందని ఆయన తెలిపారు. 'మేము ఈ సినిమాను స్వాగతిస్తున్నాం. లక్షలాది మంది ప్రజలు దీనిని చూడాలని కోరుకుంటున్నాం. రామ్‌లీలా కమిటీ సభ్యుల కోసం ఉచిత ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేస్తాం. అయితే, ట్రైలర్ మాకు కొంత బాధ కలిగించింది. అందులో కొన్ని భావోద్వేగాలు సరిగ్గా లేవని మాకు అనిపించింది. అలాగే, నటీనటుల కాస్ట్యూమ్స్ కూడా కొన్ని సన్నివేశాల్లో ఆమోదయోగ్యంగా లేవు. అందుకే ఈ సినిమా విడుదలకు ముందు మాకు కచ్చితంగా చూపించాలని డిమాండ్ చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# చేనేత వస్త్రాలు ధరించి చేయూతనివ్వాలి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

### నల్గొండలో ఘనంగా 'జాతీయ చేనేత దినోత్సవం'..

### ఐటీ టవర్ వద్ద ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం




స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన చేనేత ప్రాముఖ్యతను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసేలా 1905 లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమ స్ఫూర్తితో చేనేత ఉత్సవాన్ని దేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 7న "జాతీయ చేనేత దినోత్సవం" గా నిర్వహించుకోవడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ఐటీ టవర్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో అక్కడి నుండి రాఘవేంద్ర కాలనీ వరకు నిర్వహించిన చేనేత ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో భాగంగా నిర్వహించిన స్వదేశీ ఉద్యమం సందర్భంగా చేనేత గొప్పతనాన్ని అందరికీ చాటి చెప్పడం జరిగిందని, దాన్ని స్ఫూర్తిగా తీసుకునే తదనంతరం దేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు, చేనేత రంగానికి వివిధ రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తున్నదని, చేనేత కార్మికులకు బ్యాంకు రుణాలు, పెన్షన్లు అందిస్తున్నదని చెప్పారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత రంగానికి చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి చేనేత రంగానికి చేయూతనివ్వాలని చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ ర్యాలీలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య, చేనేత సంఘాల నాయకులు కర్నాటి వెంకటేశం, గంజి మురళి ,రాపోలు దత్త గణేష్, చేనేత సంఘాల అధ్యక్షులు పద్మశాలి సంఘం అధ్యక్షుడు పి. సత్యనారాయణ, కర్నాటి యాదగిరి, పవర్లూమ్స్ జిల్లా ఓనర్ల సంఘం అధ్యక్షులు చేరుపల్లి శ్రీనివాస్, చేనేత కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల విరాళాలతో కొనుగోలు చేసిన టీటీడీ స్థలాన్ని రక్షించాలి



అక్షర కలం : చిట్యాల

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోని ప్రతిపాదిత టీటీడీ కళ్యాణ మండపం కోసం ప్రజల విరాళాలతో కొనుగోలు చేసిన సర్వే నెం.649లోని 1 ఎకరం 12 గుంటల స్థలాన్ని కబ్జా నుంచి కాపాడాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కనకదుర్గమ్మ ఆలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు బొబ్బల శివశంకర్ రెడ్డి, జమాండ్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సుమారు 26 ఏళ్ల క్రితం కళ్యాణ మండపం నిర్మాణం కోసం కొనుగోలు చేసిన భూమిని సేల్ అగ్రిమెంట్ ప్రకారమే పూర్తిగా రిజిస్ట్రేషన్ చేసి అదే స్థలంలో కళ్యాణ మండపం నిర్మించాలని వారు కోరారు. భూమి రిజిస్ట్రేషన్ విషయంలో జరుగుతున్న పరిణామాలపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ప్రజా ప్రయోజనాల కోసమే ఈ అంశాన్ని లేవనెత్తుతున్నామని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రజల ముందు వాస్తవాలను వెల్లడించి భూమిని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే టీటీడీ స్థలానికి సంబంధించి పత్రికల్లో వచ్చిన కథనాలపై విలేకరుల పై పరువు నష్టం దావా వేస్తానని చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. ప్రజా సమస్యలపై వచ్చిన వార్తలకు వాస్తవాలతో సమాధానం చెప్పాల్సిందిపోయి మీడియాను బెదిరించడం సరికాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు నిమ్మనగోటి శ్రీనివాస్, ఎస్.కే. షబానా అజీముద్దీన్ ఆగు అశోక్ పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా కు 10న సీఎం రేవంత్ రెడ్డి రాక.!

### వరుణ యాగంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

### విజయ విహార్ వద్ద పకడ్బందీ ఏర్పాట్లకు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం

### నాగార్జునసాగర్‌లో కలెక్టర్ విస్తృత తనిఖీలు



ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



ఈ నెల 10న నాగార్జునసాగర్ సమీపంలోని విజయ విహార్ వద్ద నిర్వహించనున్న వరుణ యాగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హాజరుకానున్నారన్న ప్రాథమిక సమాచారం మేరకు ఏర్పాట్ల విషయమై నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ శుక్రవారం నాగర్జున సాగర్ సమీపంలోని విజయ విహార్ ను సందర్శించారు. వరుణ యాగం నిర్వహించే యాగస్థలి, ప్రవచనశాల ,యాగ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్ల పై దేవాదాయ , రెవెన్యూ, పోలీసు,ఇతర సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. వరుణ యాగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యాగశాల ఏర్పాటు చేసే ప్రదేశం, భారీకేడింగ్, పగోడాల ఏర్పాటు, ప్రవచనశాల ,టెంట్లు, ఎల్ఈడిలు,పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు వివిధ ప్రాంతాల నుండి యాగం నిర్వహించేందుకు వచ్చే ఋత్విక్కులు, అర్చకులకు వసతి సౌకర్యాల వంటి ఏర్పాట్లన్నీ చేయాలని చెప్పారు. అంతేకాక అన్ని చోట్లా భారీకేడింగ్ ఏర్పాటు చేయాలని ,ప్రవచనాలు వినేందుకు బయట నుండి వచ్చే సాధారణ ప్రజలకు , యాగానికి హాజరయ్యే ప్రముఖులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు, మంత్రులు,పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు అధిరులు హాజరుకానున్న దృష్ట్యా యాగశాల వద్ద యాగాన్ని తిలకించేందుకు అవసరమయ్యే ఏర్పాట్లతో పాటు,బందోబస్తు, ఇతర ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. విజయవిహార్ మొత్తం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోటేశ్వరరావును ఆదేశించారు. అలాగే అవసరమైన చోట పగోడాల ఏర్పాటుతోపాటు, తాగునీరు, మూత్రశాలలు, ముందు రోజు నుండి యాగానికి వచ్చే ఋత్విక్కులు ,అర్చకులకు భోజన, వసతి సదుపాయాలు కల్పించాలన్నారు. పోలీస్ శాఖ తరపున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, వరుణ యాగం నిర్వహించే స్థలం మొత్తం ప్లాన్ తో సహా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అదనపు ఎస్పి రమేష్, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, యాదాద్రి దేవాలయ డిప్యూటీ ఈవో డి. భాస్కర్ జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కే. భాస్కర్, డీఎస్పీ రవి, ఆర్ ఐ శ్రీనివాస రెడ్డి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



# బీబీనగర్‌లో ఘనంగా కుంభం కీర్తిరెడ్డి జన్మదిన వేడుకలు



అక్షరకలం బిబినగర్

భువనగిరి ప్రజల సేవలో కుంభం కీర్తిరెడ్డి మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని బీబీనగర్ రాజూ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి ఆకాంక్షించారు. ?కీర్తిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శ్రీ మంగళ మైసమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు, బీబీనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాల ద్వారా జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమని శ్యామ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఏ ఎస్ ఎస్ వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, కోలన్ నిఖిల్ రెడ్డి, నాయకులు గడ్డం బాలకృష్ణ గౌడ్, పంజాల శ్రీకాంత్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల భూములలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయొద్దు

అక్షర కలం, చౌటుప్పల్:

కంకణాలగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని 164 సర్వే నెంబర్ లో గతంలో 65 సంవత్సరాల క్రితం గ్రామ రైతులకు కేటాయించిన భూములలో మండల క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలనుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని...రైతులకు కేటాయించిన భూములు కాకుండా వేరే భూములు ఎంపిక చేసి మండల క్రీడాప్రాంగణం నిర్మాణం చేపట్టాలని,రైతులు సాగు చేసుకుంటున్న భూములు లాక్కున్నట్లయితే వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉంది అని,రైతుల ఉపాధి కోల్పోయి ఆర్థికంగా దెబ్బతినే అవకాశం ఉంది అని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కంకణాలగూడెం సర్పంచ్ పాలెం వీరేష్ గౌడ్



ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించి మండల క్రీడాప్రాంగణం మరో చోట ఏర్పాటు చేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు సంపతి సుధాకర్ రెడ్డి,సామ పవన్ రెడ్డి,ఎలిమినేటి లింగారెడ్డి,సంపతి శివా రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### -- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

అక్షరకలం బీబీనగర్

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు చేనేత రంగం జీవగర్ర అని, సమాజానికి అపూర్వమైన సేవలు అందిస్తున్న నేతన్నల కృషి చిరస్మరణీయమని భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని భువనగిరి కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... డూప్లికేట్ ఉత్పత్తులను అరికట్టి, అసలైన చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. లక్ష్మీ ఆసు యంత్రం ఆవిష్కరణతో తెలుగు చేనేత కళాకారుల ప్రతిభను ప్రపంచానికి చాటిన పద్మశ్రీ చింతకింది మల్లేశం సేవలను ఆయన కొనియాడారు. ?అనంతరం అర్హులైన చేనేత కార్మికులకు రుణమాఫీ భరోసా చెక్కులను, విశిష్ట ప్రతిభ కనబరిచిన నేతన్నలకు అవార్డులను ఎమ్మెల్యే అందజేశారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిష్తీ, పద్మశ్రీ చింతకింది మల్లేశం, చేనేత-జౌళి శాఖ ఏడీ శ్రీనివాస్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు చేనేత సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# చేనేత కార్మికులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే

### -- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

అక్షరకలం చౌటుప్పల్

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చండూరు మున్సిపాలిటీలో నిర్వహించిన చేనేత కళాకారుల ఆత్మీయ సమ్మేళనంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలనతో



కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన, నేతన్నలకు చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయం తర్వాత అత్యంత ముఖ్యమైన చేనేత రంగాన్ని, నేతన్నలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో సొసైటీలకు రుణమాఫీ చేయించిన విషయాన్ని గుర్తుచేస్తూ.. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు పింఛన్లు, రుణాలు, అర్హులందరికీ జియో ట్యాగ్స్, ఆప్కో ద్వారా చేనేత ఉత్పత్తుల విక్రయం వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పదవిని ఒక బాధ్యతగా భావించి, సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ముఖ్యమంత్రి వద్దకు వెళ్తానని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీతో కలిసి పనిచేసిన జ్ఞాపకాలను ఈ సందర్భంగా ఆయన నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.




# మహిళల ఆర్థిక సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

---గౌరీకుంట తండా, గుడితండాలో రూ.20 లక్షలతో మహిళా సమాఖ్య భవనాలు ప్రారంభం

---మహిళా సంఘాలకు త్వరలోనే బస్సు మంజూరు చేయిస్తామని హామీ



**అక్షరకలం దేవరకొండ**

మహిళల ఆర్థిక స్వావలంబన, సామాజిక సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. కొండమల్లేపల్లి మండలంలోని గౌరీకుంట తండా, గుడితండా గ్రామాల్లో శుక్రవారం రూ. 10 లక్షల చొప్పున మొత్తం రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనాలను అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ... మహిళా సమాఖ్యలకు శాశ్వత భవనాలు సమకూరడం వల్ల సంఘాల సమావేశాలు, పొదుపు-రుణాల నిర్వహణ, స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు ఒకే వేదికపై సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, బ్యాంకు అనుసంధాన రుణాలు, వడ్డీ లేని రుణాలతో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తోందన్నారు. అంతేకాకుండా, మహిళా సంఘాల అవసరాలు, శిక్షణ, మార్కెటింగ్, సామూహిక కార్యక్రమాల కోసం త్వరలోనే ప్రభుత్వం ద్వారా మహిళా సంఘాలకు ఒక ప్రత్యేక బస్సును మంజూరు చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాసర్ల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి వేమన్ రెడ్డి, కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగంధర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రామావత్ సరస్వతి-రవి, స్థానిక సర్పంచ్ నేనావత్ కృష్ణ, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భూతరాజు ప్రేమలత, ఏపీఎం యాదయ్య, వివోఏ రామావత్ స్వామి, వివిధ ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, బంజారా నాయకులు, పాల్గొన్నారు.

# ఏఎస్సై ఉద్యోగన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

వివిధ పోలీస్ స్టేషన్ లలో హెడ్ కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి ఏఎస్సై (అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్) గా ఉద్యోగన్నతి పొందిన 28 మంది పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారు భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, మహబూబాబాద్ జిల్లా కు బదిలీపై వెళ్ళనున్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి.. చేనేత అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు**

**అక్షర కలం : చిట్యాల**

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోని చేనేత సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గంజి సుధాకర్ పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రముఖ చేనేత ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల అభిరుచిని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన, ఆధునిక డిజైన్లతో కూడిన చేనేత వస్త్రాలను తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. చేనేత రంగాన్ని మరింత బలోపేతం చేయడంలో ప్రభుత్వం, సహకార సంఘాలు, చేనేత కార్మికులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు మిర్యాల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి చెరుపల్లి శ్రీనివాస్, కోశాధికారి కోట దయాకర్, డైరెక్టర్లు మిర్యాల ప్రకాష్, వడ్డేపల్లి రాములు, మిర్యాల నరేందర్, భక్త మార్కండేయ, పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జిల్లా మనోహర్, కార్యదర్శి గంజి వెంకటేశం, కుల పెద్దలు సంగిశెట్టి మనోహర్, గుజ్జరీ యాదగిరి, చెరుపల్లి గోవర్ధన్, సూరేపల్లి సూర్యనారాయణ, గంజి గోవర్ధన్, గంజి అంజయ్య, ఆనంద వెంకటేశం, తడక మురళి, గంజి యాదగిరి, వనం దశరథ, హరికృష్ణతో పాటు పలువురు చేనేత కార్మికులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# అక్టోబర్ 19న ముసాయిదా ఓటర్ జాబితా

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనే ధ్యేయం

## సర్ పురోగతిపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా పారదర్శక ఓటరు జాబితా రూపొందించడమే ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్ర శేఖర్ అన్నారు. సర్ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ, సర్ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్,తదితర అంశాలపై శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. గత వారం నిర్వహించిన సమావేశంలో ఆయా పార్టీల ప్రతినిధులు పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ, సర్ కార్యక్రమంపై సూచించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సర్ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ ను ఆయన సమావేశానికి హాజరైన పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. సరించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25,2026 నుండి ఆగస్టు 10 వరకు బిఎల్ ఓ ల ఇంటింటి సందర్శన ఉంటుందని, 10 న పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ, ఆగస్టు 17 న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ, 17 నుండి సెప్టెంబర్ 16 వరకు నెల రోజులపాటు ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాల స్వీకరణ, ఆగస్టు 17 నుండి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాల పరిష్కారం ఉంటాయని, అక్టోబర్ 19న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ ప్రజాప్రతినిధులకు వివరించారు. సర్ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాలో 99.95 శాతం డిజిటలైజేషన్ పూర్తయినట్లు కలెక్టర్ వెల్లడించారు. కేంద్ర న్నికల సంఘం





ఎన్యూమరేషన్ ఫారాల ఎడిట్ ఆప్షన్ బి ఎల్ వో లకు ఇచ్చినందున, ముసాయిదా ఓటరు జాబితా ప్రచురితమయ్యే నాటికి ఓటరు జాబితాలో పూర్తి స్పష్టత రావాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు జాబితా నుండి తొలగిపోకూడదని, అలాగే అర్హత లేని వారు జాబితాలో ఉండరాదని చెప్పారు. ఎన్యుమరేషన్ ఫారాల సవరణ పకడ్బందీగా నిర్వహించాలని, ఈ విషయమై అందరికీ తెలిసేలా అవసరమైతే మండల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి మరోసారి రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని సూచించారు. ప్రతి బిఎల్ఓ ఎన్యుమరేషన్ ఫారాలు కరెక్షన్ చేసి ఇవ్వాలని, నియోజకవర్గస్థాయి బూతు లెవల్ ఏజెంట్లు బిఎల్ఓ స్థాయిలో జరిగే సమావేశాలకు హాజరై ఫారాలు మరో సారి పరిశీలించుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని కోరారు. ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురితం చేయనున్నందున, ఎన్యూమరేషన్ ఫారాల కరెక్షన్ మరియు డిజిటలైజేషన్ ను ఈ నెల 10 లోగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ రెండు, మూడు పోలింగ్ బూతులు ఒకే చోట ఉన్నట్లయితే ఓటర్లకు దగ్గరయ్యే లొకేషన్ లో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని, ఎవరైనా ఓటర్లు తప్పుడు దృవపత్రాలు సమర్పించి ఓట్లు పొందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, చనిపోయిన ఓటర్ల తొలగింపు సందర్భంగా మరోసారి పూర్తి స్థాయిలో పరిశీలించి తొలగించాలని, ఓటరు జాబితాలో ప్రముఖుల పేర్లు తప్పుగా ఉన్నట్లయితే సరి చేయాలని సూచించారు. జిల్లాలో సర్ కార్యక్రమాన్ని బిఎల్ ఓ లు పారదర్శకంగా, నిర్దేశించిన సమయం ప్రకారం సమర్థవంతంగా నిర్వహించడం పట్ల బిఎల్ఓ లను, జిల్లా యంత్రాంగాన్ని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు అభినందించారు. సిపిఐ (ఎం) నర్సిరెడ్డి, బిజెపి నుండి లింగస్వామి బిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ నుండి ముంతాజ్ అలీ, ఎన్సీపీ నుండి రఫీక్ , ఏఐఎంఐఎం నుండి ఖాజా గౌస్ మొహియుద్దీన్, బిఎస్పీ నుండి రవిశంకర్, టిడిపి నుండి తేలు అన్న రవి తదితరులు మాట్లాడారు. ఆర్డీవోలు వై. అశోక్ రెడ్డి, శ్రీదేవి, పద్మప్రియలు వారి డివిజన్లకు సంబంధించి ఇప్పటివరకు సర్ డిజిటలైజేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ సమాచారాన్ని తెలియజేశారు. జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణమూర్తి, ఏ ఈ ఆర్ వో లు, తహసిల్దారులు, డిప్యూటీ తహసిల్దార్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# 'చేతిలో గొడుగు.. జనంతో అడుగు..!'

**-మార్నింగ్ వాక్ లో మంత్రి పొంగులేటి శ్రీనన్న**

**అక్షర కలం/ఏదులాపురం మున్సిపాలిటీ :**

ఆకాశం వర్షిస్తోంది... వాన తుంపరలు కాలనీ బాటలను తడుపుతున్నాయి... అయినా ఆ ప్రజా సంకల్పం ఆగలేదు! వర్షం పడుతున్నా ఏమాత్రం వెనకడుగు వేయకుండా, ఒక చేతిలో గొడుగు పట్టుకుని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగారు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. శుక్రవారం ఉదయం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22, 23వ వార్డులైన సాయిగణేష్ నగర్, ఇందిరమ్మ కాలనీల్లో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్‌తో కలిసి మంత్రి సాగించిన క్షేత్రస్థాయి పర్యటన పాలనకు ఒక కొత్త నిర్వచనాన్ని ఇచ్చింది.

**- నడివీధి టీ కొట్టు వద్ద నలుగురిలో ఒకడై... వేడి టీ కప్పుతో ఆప్యాయ పలకరింపులు**



హంగులు లేవు... ఆర్భాటాలు అసలే లేవు! పర్యటన మధ్యలో సాయిగణేష్ నగర్ వీధిలోని ఒక చిన్న టీ కొట్టు వద్ద మంత్రి ఆగిపోయారు. సామాన్య పౌరుడిలా అక్కడ ఉన్న బెంచ్ మీద ఆసీనులై, స్థానికులతో కలిసి వేడివేడి టీ తాగారు. ఆ తేనీటి కప్పు నురగల్లోంచే ప్రతి ఇంటా ఉన్న సమస్యలను ఆప్యాయంగా పలకరించారు. తాగునీటి తిప్పలు, కరెంట్ తీగల భయాలు, వర్షపు నీటి ఇబ్బందులను ప్రజలు మంత్రి ముందు ఉంచగా... 'నేనున్నాను' అంటూ భరోసానిచ్చారు. తమ ఊరి నేత తమ పక్కనే కూర్చుని టీ తాగుతూ కష్టసుఖాలు వినడంతో కాలనీవాసుల సంతోషం వ్యక్తం చేశారు.

**- రూ.100 కోట్ల నిధులతో... మోడల్ మున్సిపాలిటీగా ఏదులాపురం రూపకల్పన**

ఏదులాపురం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రూ.100 కోట్ల నిధులు ఈ మంజూరు చేశారని ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. గ్రామ పంచాయతీల కలయికగా ఏర్పడిన ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. వర్షపు నీరు నిలిచే లోతట్టు ప్రాంతాల్లో శాశ్వత డ్రైనేజీ నిర్మాణాలు, తుమ్మ చెట్ల తొలగింపు, తాగునీటి సరఫరాను మెరుగుపరచడం వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడతామని హామీ ఇచ్చారు.

**- ప్రజా అవసరాలే ప్రాధాన్యం... అధికారులకు ఆదేశాలు**

ఇందిరమ్మ ఇళ్లు, స్థలాల కోసం ప్రజలు సమర్పించిన వినతులను ప్రభుత్వం అత్యంత సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి పునరుద్ఘాటించారు. మున్సిపాలిటీలో కొనసాగుతున్న పార్కుల అభివృద్ధి పనులను ఈ నెలాఖరుకల్లా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఏదులాపురం మునిసిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఆర్అండ్‌బీ ఎస్ఈ యుగంధర్, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, ఆర్డీఓ శ్రీనివాస్ మరియు దానవాయిగూడెం 59వ, డివిజన్ పలు సమస్యలు చల్లా కృష్ణ, మంత్రి పొంగిలేటి దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

**అక్షర కలం :రంగారెడ్డి**

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుఎల్‌నినో ప్రభావం, భారత వాతావరణ శాఖ (ఐ ఎం డి ) అంచనా వేసిన సాధారణం కంటే తక్కువ వర్షపాతం పరిస్థితుల దృష్ట్యా జిల్లాలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

శుక్రవారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎల్‌నినో పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా రూపొందించిన ప్రత్యామ్నాయ పంటల కార్యాచరణ ప్రణాళిక అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు జిల్లా కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాల్లో రూపొందించిన కంటింజెన్సీ క్రాప్ ప్లాన్‌ను వెంటనే అమలు చేయాలని, రైతులు అధిక నీటి అవసరమున్న వరి సాగుపై అధికంగా ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న నీటి వనరులు, వర్షాభావ పరిస్థితుల్లో నీటి అవసరం అధికంగా ఉండే పంటల సాగు వల్ల కలిగే ప్రమాదాలపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని అన్నారు. ప్రత్యామ్నాయ పంటల ఎంపికలో రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం, వ్యవసాయ సలహాలు అందించడంతో పాటు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కంటింజెన్సీ క్రాప్ ప్లాన్ జిల్లా స్థాయికే పరిమితం కాకుండా మండల, గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు తగిన సమాచారం, ప్రభుత్వ సహాయక చర్యలు అందేలా చూడాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రతి జిల్లాలో నీటిపారుదల సలహా మండలి (ఇరిగేషన్ అడ్వైసరీ బోర్డు ) సమావేశాలను తక్షణమే నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. జలాశయాలు, సాగునీటి ప్రాజెక్టులు, ఇతర నీటి వనరుల్లో అందుబాటులో ఉన్న నీటి నిల్వలను సమీక్షించి, ఆ సమాచారాన్ని రైతులకు పారదర్శకంగా తెలియజేయాలని సూచించారు. దీంతో రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకుని నీటి అవసరం అధికంగా ఉండే పంటల సాగును నివారించగలరని తెలిపారు. వ్యవసాయ, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని మంత్రి స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ స్వయం సహాయక సంఘాల ద్వారా సమీకృత వ్యవసాయ చెరువుల నిర్మాణంపై వివరించారు. జిల్లాల్లో ఈ పనులను వేగవంతం చేసి నీటి సంరక్షణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్లకు సూచించారు. వనమహోత్సవ కార్యక్రమం అమలుపై కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, ఈ నెల 15న సంగారెడ్డిలో గౌరవ ముఖ్యమంత్రి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అటవీ శాఖ అధికారి శివ ఆశిష్ సింగ్, జడ్పీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) సురేష్ మోహన్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట నారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారులు వనజాత, హరీష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుజాత, విద్యాశాఖ అధికారులు, వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమంగా మార్చిన పుల్లారెడ్డి

### మోడల్ బాలికల హాస్టల్ విద్యార్థినులకు ప్లేట్ల పంపిణీ..

### సామాజిక సేవే లక్ష్యమని వెల్లడి



**గండీడ్, ఆగస్టు 7. అక్షర కలం :**

జన్మదిన వేడుకలను ఆర్భాటాలకు పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ గంగుల పుల్లారెడ్డి అన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా వెన్నచేడ్ మోడల్ బాలికల హాస్టల్‌లోని ద్వితీయ సంవత్సరం విద్యార్థినులకు భోజన ప్లేట్లను పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి హాస్టళ్లలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పుట్టినరోజు వేడుకలపై చేసే అనవసర ఖర్చుకు బదులుగా విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులు అందించడం ద్వారా నిజమైన సంతృప్తి లభిస్తుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా విద్య, వైద్యం, పేదల సంక్షేమానికి సంబంధించిన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. హాస్టల్ సిబ్బంది, విద్యార్థినులు పుల్లారెడ్డి సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు అందించిన ప్లేట్లు వారి నిత్యావసరాల్లో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొట్టల చిన్నయ్య, దోమ పులిందర్ రెడ్డి, శరణప్ప, అంతర్గని రాములు, ఎం.డి. ఇజాజ్ పాషా, రాముురావణ్ ధర్మ, నందుతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పుల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కలెక్టరేట్ క్యాంటీన్‌పై కలెక్టర్ ఆకస్మిక దాడి

### పరిశుభ్రత, ఆహార నాణ్యతపై రాజీ లేదన్న ఖుష్బూ గుప్తా

### ఉద్యోగులు, ప్రజలతో మాట్లాడి సమస్యలపై ఆరా

### నాసిరకం ఆహారం అందిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



**మహబూబ్‌నగర్, ఆగస్టు 6 ( అక్షర కలం ) :**

జిల్లా కలెక్టరేట్ క్యాంటీన్‌లో పరిశుభ్రత, ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. క్యాంటీన్‌లో భోజన తయారీ, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, సిబ్బంది నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న ఉద్యోగులు, వివిధ పనుల నిమిత్తం కలెక్టరేట్‌కు వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి అందిస్తున్న భోజనం నాణ్యతపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఆహారం రుచి, నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రతి ఉద్యోగి, ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడం క్యాంటీన్ నిర్వాహకుల బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆహార నాణ్యతపై ఫిర్యాదులు వచ్చినా, నాసిరకం ఆహారం అందిస్తున్నట్లు తేలినా ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌తో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్యాంటీన్ నిర్వహణలో పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వినియోగదారుల ఆరోగ్యంతో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్పష్టం చేశారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ :

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు,07)**

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో శుక్రవారం, పేట జిల్లా ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు, మరికల్ మండల తహసిల్దార్ కార్యాలయం నందు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మరికల్ మండల తహసిల్దార్ రామకోటి, జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గం ఇన్చార్జ్ చెన్నయ్య సాగర్, వివిధ గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ విషయమై నాయకులు మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతా ఉందని గుర్తు చేశారు. అదేవిధంగా మండల తహసిల్దార్ రామకోటి మాట్లాడుతూ ఈ డబ్బులను ఉపయోగకరంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మండల తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.



# బీజేపీ: బి. రాజు ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడిగా బాధ్యతలు

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు,07)**



మరికల్, ఆగస్టు 7: భారతీయ జనతా పార్టీ మరికల్ మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్ ఆధ్వర్యంలో బి. రాజును బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా పార్టీయొక్క స్థానిక నేతలు నూతన అధ్యక్షుడిని అభినందిస్తూ, పార్టీ బలోపేతానికి పూర్తి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.నేతలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్ర జా సంక్షేమ పథకాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో, నిబద్ధతతో పని చేయాలని ఆకాంక్షించారు. బీజేపీని మరింత బలపరచి పార్టీని విజయపంలో నడిపించేందుకు అన్ని బర్గుల ప్రభావవంతమైన భాగస్వామ్యం అవసరమని వారు పిలుపునిచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి. రాజు పార్టీ ఆశలకు అనుగుణంగా ఎస్సీ మోర్చాను మండలంలో మరింత బలపేతం చేస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు వడ్డే శ్రీరామ్, మహేష్ శెట్టి, బీజేవైఎం మండల అధ్యక్షుడు నరేష్ గౌడ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సురేంద్ర గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు రాజేష్ యాదవ్, వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ సీమ శివకుమార్, సీనియర్ నేతలు చెన్నయ్య, టైలర్ నరసింహులు, గొల్ల రవి, వై.డి. గుప్తా నాగేష్ కుమార్, తిరుపతయ్య, ఎస్.కె. రాము తదితరులు పాల్గొన్నారు.

# మాల్దాకల్ సర్పంచ్ చిటమ్మా భర్త గోపాల్ ను, మాజీ ఎంపీపీ గోవింద్ ను పరామర్శించిన చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య



**గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

ఈరోజు మల్దకల్ సర్పంచ్ చిటమ్మా భర్త గోపాల్ ప్రమాదషత్తు కిందపడి చెయ్ ఫ్రాక్చర్ అయింది మరియు మాజీ ఎంపీపీ గోవింద్ బైక్ మీదనుండి కిందపడి కాలు ఫ్రాక్చర్ అయింది వారిద్దరినీ ఈరోజు మాల్దాకల్ లో వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన సరితమ్మ... వారితో పాటు.. పెద్దపల్లి సర్పంచ్ శిరీష రాజశేఖరరెడ్డి,డీసీసీ జనరల్ సెక్రటరీ లక్ష్మణ్, గద్వాల మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాల్దాకల్ ఉపసర్పంచ్ సత్యమ్మ ఆంజనేయులు, మాల్దాకల్,మంగంపేట సర్పంచ్ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప కిష్టన్నా, అయ్యప్ప, పెద్దపల్లి ఉప సర్పంచ్ నర్సింహులు, నాగన్న, జయనందం, కొండపగు యేసేబు, అమృత్, మల్లిగౌడ్, పరుశరాముడు, దోని ఆంజనేయులు, ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

# గద్వాల చేనేత బ్రాండ్‌ను కాపాడుకోవాలి: ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

గద్వాల చేనేత జరీ చీరలకు భౌగోళిక గుర్తింపు ఉన్నందున, ఈ ప్రత్యేక బ్రాండ్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాలను బలోపేతం చేస్తామని, బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించి చేనేత కార్మికులకు రుణాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కార్మికుడికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. జిల్లాలోని చేనేత కార్మికుల రూ.14.23 కోట్ల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని తెలిపారు. అనంతరం చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, సీనియర్ కార్మికులను సన్మానించారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. రూ.85 లక్షల విలువైన నేతన్న భద్రత చెక్కును కార్మికులకు అందించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు చేనేత దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వాల్మీకి బోయ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ జయలక్ష్మి, చేనేత జౌళి శాఖ ఏడి ఇందిర, ప్రజాప్రతినిధులు, చేనేత సంఘాల అధ్యక్షులు, మాస్టర్ వీవర్స్, పాల్గొన్నారు.

# పగలురెక్కి రాత్రికి చోరీ

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**




జోగులాంబ గద్వాల జిల్లా జమ్మిచేడు గ్రామంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో రెండు వేరు వేరు గృహ చోరి సంఘటనలు చోటుచేసుకున్నాయి చోరీకి సంబంధించి సిఐ టంగుటూరి శ్రీనివాస్ రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ పత్రిక సమావేశంలో వెల్లడించారు ప్లాస్టిక్ సామాన్లు విక్రయించే పేరుతో గద్వాల పరిసర గ్రామాల్లో తిరుగుతూ ఇల్లును రెక్కి నిర్వహించి రాత్రి వేళలో చోరీలకు పాల్పడుతున్నట్టు తేలింది అన్నారు బాధితులు ఎలుక బుచ్చమ్మ మరియు ముక్కిర వెంకటేష్ నుంచి చోరి చేసిన 245000 లక్షల విలువైన బంగారు ఆభరణాలు మరియు పాకెట్ కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నరు. శుక్రవారం ఉదయం గద్వాల్ రైల్వే స్టేషన్ సమీపంలో వాహనాల తనిఖీలు మరియు అనుమానస్పద వ్యక్తుల ధ్రువీకరణ నిర్వహిస్తున్న సమయంలో ఇతర రాష్ట్రానికి చెందిన కొందరు వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు గమనించారు వారి వివరాలు పరిశీలిస్తున్న సమయంలో ఒక వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు వెంటాడి పట్టుకుని గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి విచారించారు దర్యాప్తులో ఆ1 రితేష్ షిండే తండ్రి యోగేష్ షిండే వయస్సు 20 సంవత్సరాలు మహారాష్ట్ర కు చెందిన వ్యక్తి అని నిర్ధారణ అయింది ఆ2 సోయం తండ్రి జయరాం రాథోడ్ వయసు 18 సంవత్సరాలు ప్రస్తుతం ఆ2 పరారీలో ఉన్నాడు ఈ రెండు కేసులను విజయవంతంగా చేదించి దొంగలించబడిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని ప్రధాన నిందితుడిని అరెస్టు చేసిన గద్వాల రూరల్ ఎస్ఐ శ్రీకాంత్,దర్యాప్తు బృందాన్ని జోగులాంబ గద్వాల జిల్లా పోలీసులు అభినందించారు.

# ఈవీఎం గోదాం నెలవారి తనిఖీ నిర్వహించిన... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్



**మెదక్, ఆగస్టు 07(అక్షర కలం):**

ఈవీఎం గోదాం ను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ నెలవారి తనిఖీ నిర్వహించారు. శుక్రవారం కలెక్టర్ కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నెలవారి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిష్టర్ లు సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రతి నెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలునిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటలు భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ హర్ దీప్ సింగ్ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి..... - కలెక్టర్ ప్రతిమాసింగ్.....

**మెదక్, ఆగస్టు 07(అక్షర కలం):**

ఈ నెల 15వ తేదీన భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ప్రతిమాసింగ్ ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ పై జిల్లా అధికారులతో శుక్రవారం మినీ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించేందుకు గ్రౌండ్, డయాస్ ను పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పూల అలంకరణతో సిద్ధం చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన స్టాళ్లు, శకటాల ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుటకు వీలుగా, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని జిల్లా ప్రణాళిక అధికారికి సూచించారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా ఆ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది ఉండాలని పేర్కొన్నారు. గ్రౌండ్ లో పారిశుధ్య పనులను నిర్వహించాలని మెదక్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.వేడుకల సందర్భంగా గ్రౌండ్ కు వచ్చు ప్రజలకు, విద్యార్థిని, విద్యార్థులకు త్రాగు నీటికి వాటర్ బాటల్స్ సమకూర్చాలని, జాతీయ




భావం పెంపొందెలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించేందుకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ పకడ్బందీగా పార్కింగ్, బారికేడ్లు, బందోబస్తు, స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు.కార్యక్రమంలో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్,ఆర్డీవో రమాదేవి, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955